కక్షలు.. కేసులు

కదిలితే కేసు.. ప్రశ్నిస్తే అరెస్టు.. వైసీపీ ఐదేళ్ల పాలన సాగిన తీరు, టీడీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా కేసులు, అరెస్టులతో ఇబ్బందులు ఎదుర్కొన్న వైనం గురువారం విడుదల చేసిన శ్వేతపత్రంలో బహిర్గతమైంది. పోలీసులను అడ్డంపెట్టుకుని నాటి ప్రభుత్వ దమనకాండను కూటమి ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు వివరించింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గడిచిన ఐదేళ్లు టీడీపీ శ్రేణులను తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురి చేసిన తీరు తెలిసి పలువురు ఆశ్చర్యపోయారు. నియోజకవర్గ ఇన్చార్జీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు ఇలా ముఖ్య నేతలు మొదలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే నాయకులు, కార్యకర్తల వరకు కేసులతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించినా, సోషల్ మీడియాలో పోస్టు పెట్టినా కేసులు పెట్టి వేధింపులకు గురిచేశారని తేలింది.

కేసులు.. ఇలా

ఉమ్మడి గుంటూరు జిల్లా టీడీపీ నేతలపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసుల గురించి సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు.

నారా లోకేశ్	- 17
జీవీ ఆంజనేయులు	- 17
చదలవాడ అరవింద్‌బాబు	- 17
ధూళిపాళ్ల నరేంద్ర	- 16
ప్రత్తిపాటి పుల్లారావు	- 13
తెనాలి శ్రావణ్‌కుమార్	- 8
యరపతినేని శ్రీనివాసరావు	- 5
జూలకంటి బ్రహ్మారెడ్డి	- 5

- కదిలితే కేసు.. ప్రశ్నిస్తే అరెస్టు
- ఎమర్జెన్సీని తలపించిన వైసీపీ పాలన
- 8 మంది ఎమ్మెల్యేలపై 100కుపైగా కేసులు
- పోలీసుల తీరుతో టీడీపీ నేతల ఉక్కిరిబిక్కిరి
- వైసీపీ కార్యకర్తలను తలపించేలా ఖాకీల విధులు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో టీడీపీ శ్రేణులపై వేలాది కేసులు
- శాంతిభద్రతలపై శ్వేతపత్రంలో నాటి ప్రభుత్వ దమనకాండ బహిర్గతం



గుంటూరు, నరసరావుపేట, జూలై 25: ప్రశ్నించకూడదు.. మాట్లాడకూడదు.. కాదంటే కేసులు.. అడ్డుపడితే అరెస్టు.. ప్రజా సమస్యలపై ఆందోళలకు సిద్ధపడితే గృహ నిర్బంధాలు.. అన్నట్లుగా వైసీపీ ఐదేళ్ల పాలన సాగింది. రాజకీయ కక్ష సాధింపు చర్యల కోసం చట్టాన్ని దుర్వినియోగం చేసింది. తప్పుడు కేసులతో టీడీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేసింది. ఎమర్జెన్సీని తలపించే విధంగా రాష్ట్రంలో పరిస్థితులను తీసుకువచ్చి చీకటి పాలన సాగించింది. తప్పుడు కేసులు బనాయించడంలో పోలీసులు పోటీలు పడ్డారు. ఒక్క ఉమ్మడి గుంటూరు జిల్లాలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలపై వేలాది కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోని 17 మంది ఎమ్మెల్యేల్లో కేవలం 8 మందిపైనే 100కు పైగా కేసులు నమోదయ్యాయి. టీడీపీ ముఖ్య నేతలను లక్ష్యంగా చేసుకుని వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధించడం ఒక ఎత్తు అయితే పార్టీ శ్రేణుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా కేసులు బనాయించడం మరో ఎత్తుగా చెప్పవచ్చు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మొదలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, యరపతినేని శ్రీనివాసరావు, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, తెనాలి శ్రావణ్‌కుమార్, నక్కా ఆనందబాబు, జీవీఎస్ ఆంజనేయులు, చదలవాడ అరవింద్‌బాబు ఇలా ఎమ్మెల్యేలపై గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎడాపెడా కేసులు బనాయించారు. మారణాయుధాలతో దాడులకు తెగబడి చంపడానికి ప్రయత్నించినా హత్యాయత్నం కేసు నమోదుకి సవాలక్ష ఆధారాలు అడిగే పోలీసులు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై మాత్రం అడ్డగోలుగా హత్యాయత్నం కేసులు బనాయించి వేధించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పోలీసులు పావులుగా మారారు. ఇక టీడీపీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడులు, హత్యాయత్నాలకు లెక్కలేదనే చెప్పాలి. ఆయా నేతలు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసినా ఆలకించే దిక్కు లేకుండా పోయింది. అంతేగాక బాధితులపైనే తిరిగి తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపారు. నేతల హౌస్ అరెస్టులు, గృహనిర్బంధాలు నిత్యకృత్యమయ్యాయి. మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలపై కూడా పెద్ద ఎత్తున తప్పుడు కేసులు బనాయించారు. మొత్తం మీద గడిచిన ఐదేళ్లలో జిల్లాలో చోటు చేసుకున్న పరిణామాలను తలచుకుంటే పార్టీ నేతలతో పాటు కార్యకర్తలు సైతం వణికిపోయారు.

32 రోజులు రిమాండ్‌లో ఎమ్మెల్యే నరేంద్ర

వైసీపీ ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, అరాచకాలను నిలదీసి ప్రభుత్వ దుర్మార్గాలను ప్రజల్లో ఎండగడుతున్న నేతలను గత ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుని పోలీసులతో తప్పుడు కేసులు పెట్టి వేధించింది. ఈ క్రమంలో ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌ను గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర వేధింపులకు గురి చేసింది. గతంలో సంఘం డెయిరీ చైర్మన్‌గా కిలారి రాజన్‌బాబు ఉన్న సమయంలో ఏర్పాటైన ధూళిపాళ్ల వీరయ్య చౌదరి చారిటబుల్(డీవీసీ) ట్రస్ట్‌కు సంఘం డెయిరీకి చెందిన 10 ఎకరాలను బదలాయించింది. ఆ తరువాత సంఘం చైర్మన్‌గా ధూళిపాళ్ల నరేంద్ర ఎన్నికైన తర్వాత డెయిరీకి చెందిన పొలాలను కాజేశాడంటూ కేసు నమోదు చేసి అర్ధరాత్రి అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్‌కు తరలించారు. జైలులో 32 రోజులు రిమాండ్ ఖైదీగా నిర్బంధించారు. అప్పటి స్థానిక ఎమ్మెల్యే అక్రమ క్వారీయింగ్, అనుమర్లపూడిలో దళితుల భూముల కబ్జా, గుంటూరులో దళిత యువతి రమ్య హత్య నేపథ్యంలో కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన సందర్భం, రాజధాని ఉద్యమంలోనూ నరేంద్రపై తప్పుడు కేసులు బనాయించారు. ఓ దశలో ఆయన తీవ్ర మానసిక ఒత్తిడితో అనారోగ్యం పాలైన పరిస్థితి కూడా ఉంది.

ఐపీసీ స్థానంలో వైసీపీ

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవ ల ఐపీసీకి బదులుగా నూతన చట్టాలను అమల్లోకి తీసుకువస్తే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లకు ముందే వైసీపీ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. టీడీపీ నేతలను, గతంలో చురుగ్గా పనిచేసిన వారిని ఇలా ఏ ఒక్కరినీ వదలకుండా వారి స్థాయిలను బట్టి జాబితాలను సిద్ధం చేసి మరీ కేసుల మీద కేసులు పెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారు. ఐపీసీకి బదులు వైసీపీని అమలు చేయగా వైసీపీ కార్యకర్తలను మరిపించేలా ఖాకీ ముసుగు ధరించిన పోలీసులు కేసులతో విరుచుకుపడ్డారు.

యరపతినేని, బ్రహ్మారెడ్డిలపై హత్యాయత్నం కేసులు

గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డిలపై కూడా పెద్దఎత్తున తప్పుడు కేసులు బనాయించారు. పల్నాడులో వైసీపీ దురాగతాలపై ఎమ్మెల్యే యరపతినేని మొదటి నుంచి పోరాడుతున్న ఆయనను టార్గెట్ చేసి కేసులతో వేధించింది. తొలుత అక్రమ మైనింగ్ అంటూ వేధించే ప్రయత్నం చేసింది. పిడుగురాళ్లలో జరిగిన ఓ ఘర్షణలో వైసీపీ నాయకుడి ఫిర్యాదు మేరకు యరపతినేని శ్రీనివాసరావుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. దీనితోపాటు మరికొన్ని నిబంధనల ఉల్లంఘన పేరుతోనూ కేసులు నమోదు చేశారు. ఫ్యాక్షన్ నియోజకవర్గమైన మాచర్లలో అరాచకాలు సృష్టించిన పిన్నెల్లి సోదరులు టీడీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేశారు. పార్టీ జెండా పట్టుకోడానికి టీడీపీ కార్యకర్తలు భయంతో వణికిపోయే పరిస్థితులు తీసుకొచ్చారు. ఈ పరిస్థితుల్లో జూలకంటి బ్రహ్మారెడ్డి రంగంలోకి దిగగా పిన్నెల్లి సోదరులు ఆయనపై తప్పుడు కేసులు బనాయించడమే గాక పలు దఫాలు హత్యాయత్నానికి కూడా ప్రయత్నించారు. బ్రహ్మారెడ్డి టీడీపీ ఇన్‌చార్జిగా ఉంటే తమ ఆటలు సాగవని భావించిన పిన్నెల్లి సోదరులు పోలీసులను అడ్డం పెట్టుకుని దారుణాలకు తెగబడ్డారు. రెండు మూడు నెలలు బ్రహ్మారెడ్డిని నియోజకవర్గంలోకి అడుగుపెట్టనివ్వకుండా వేధించారు. ఓ ప్రమాదంలో పిన్నెల్లి సోదరులు బాధితులపై ఒత్తిడి తీసుకొచ్చి బ్రహ్మారెడ్డిపై అట్రాసిటీ కేసులు బనాయించారు. బ్రహ్మారెడ్డి వెల్దుర్తిలో దళితవాడకు వస్తున్నారనే కారణంగా అక్కడ యువకులు బైక్ ర్యాలీ నిర్వహిస్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇదేమిటని అడగడానికి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా ఎస్ఐ శ్రీహరి ఏకంగా బ్రహ్మారెడ్డి పై హత్యాయత్నం కేసు బనాయించారు.

శ్రావణ్ కుమార్‌పై ఎస్సీ ఎస్టీ కేసు

టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ గూండాలు దాడికి పాల్పడి విధ్వంసం సృష్టించిన సందర్భంలో అక్కడ అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తిని పార్టీ శ్రేణులు అటకాయించాయి. ఆ సమయంలో అక్కడే ఉన్న తెనాలి శ్రావణ్‌కుమార్ అతడ్ని నిలదీశారని అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఆ తర్వాత శ్రావణ్‌కుమార్‌పై ఆ సెక్షన్ తొలగించినా మిగిలిన సెక్షన్ల కింద కేసు కొనసాగుతూనే ఉంది. అంతేగాక రాజధాని మహిళలు కనకదుర్గమ్మ ఆలయంలో మొక్కలు తీర్చుకునేందుకు వెళుతుండగా వారికి సంఘీభావంగా ఉన్న శ్రావణ్‌కుమార్ నాటి ఎస్పీ విజయారావు, ఇతర పోలీస్ అధికారులపై దౌర్జన్యం చేశారంటూ మరో కేసు బనాయించారు. రాజధాని ఉద్యమం తో పాటు చట్ట నిబంధనలు ఉల్లంఘించారంటూ మరికొన్ని కేసులు కూడా బనాయించారు.

జీవీ ఆంజనేయులుపై చోరీ కేసు

గత ప్రభుత్వంలో పోలీస్ యంత్రాంగం ఏ స్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడిందో ప్రస్తుత వినుకొండ ఎమ్మెల్యే జీవీఎస్ ఆంజనేయులుపై నమోదైన కేసే నిదర్శనం. వినుకొండ నియోజకవర్గంలో నాటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు ప్రభుత్వ భూముల్లో వేలాది ట్రక్కుల గ్రావెల్ ను అక్రమంగా తరలించారని ఆధారాలను మీడియాకు చూపేందుకు వెళ్లిన జీవీపై ఫ్యాక్టరీలో సామాగ్రి దొంగలించారంటూ చోరీ కేసు నమోదు చేశారు. కరోనా బాధితులను పరామర్శించేందుకు వెళితే దానిపై కూడా కేసులు బనాయించారు. ఇక ప్రస్తుత నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుపైన పెద్ద ఎత్తున కేసులు నమోదు చేశారు. చిలకలూరిపేటలో మాజీ మంత్రి ప్రతిపాటి పుల్లారావు పైన అనేక తప్పుడు కేసులు బనాయించి వేధించారు. ఇక పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌పై అనేక రకాలైన సెక్షన్ల కింద రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో పెద్దసంఖ్యలో కేసులు నమోదు చేసారు.

గ్రావెల్ మైనింగ్‌పై విజిలెన్స్



- అక్రమ తవ్వకాలపై విచారణకు ఆదేశాలు
- నాడు జరిగిన అక్రమాలపై వివరాలు సేకరిస్తున్న ప్రభుత్వం
- రూ.2వేల కోట్లకుపైగా తవ్వకాలు జరిగి ఉంటాయని అంచనా
- వైసీపీ నేతలు, వారికి సహకరించిన అధికారుల్లో ఆందోళన

గుంటూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో వందల ఎకరాల్లో అనుమతులు లేకుండా గ్రావెల్‌ని తవ్వేసి రూ.కోట్లు వెనకేసుకున్నారు. చేబ్రోలు పరిధిలో నిబంధనలకు పాతరేసి కొన్ని చోట్ల 25 మీటర్ల వరకు కూడా వెళ్లి గ్రావెల్‌ని తవ్వేశారు. టీడీపీ పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెద్ద ఉద్యమమే నడిపారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం తాజాగా గ్రావెల్ అక్రమ తవ్వకాలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఇంచుమించుగా రూ.2 వేల కోట్లకు పైగా గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరిగి ఉంటాయని అంచనా. దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా విచారణకి ప్రభుత్వం సిద్ధపడినట్లు సమాచారం. దీంతో నాడు అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలు, వారికి సహకరించిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి.

96 ఎకరాలకు అనుమతి.. 700 ఎకరాల్లో తవ్వకాలు

గ్రావెల్ నిక్షేపాలకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో చేబ్రోలు మండలం పెట్టింది పేరు. ఇక్కడ వడ్లమూడి, వీరనాయునిపాలెం, శేకూరు, శలపాడు, కొత్తరెడ్డిపాలెం, అనమర్లపూడి తదితర గ్రామాల్లో గ్రావెల్ భూముల విస్తీర్ణం ఎక్కువగా ఉన్నది. గతంలో నిబంధనల మేరకు మైనింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకుని తవ్వకాలు జరిపించేవారు. తద్వారా మినరల్ రెవెన్యూ కూడా ప్రభుత్వానికి వచ్చేది. ఎప్పుడైతే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిందో ఇక్కడి గ్రావెల్‌పై వారి కన్ను పడింది. కరోనా లాక్‌డౌన్‌లోనూ ఇక్కడ తవ్వకాలను ఆపకుండా రాత్రింబవళ్లు కొనసాగించారు. గత ఐదేళ్లలో ఇక్కడ గ్రావెల్ తవ్వకాల కోసం ఎన్‌వోసీలు తీసుకున్నది కేవలం 96 ఎకరాలు మాత్రమేనని సమాచారం. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం సుమారు 700 ఎకరాల వరకు వేర్వేరు గ్రామాల్లో తవ్వకాలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి పొందిన భూమిలో 18 అడుగులు(ఆరు మీటర్లు) లోతు మాత్రమే గ్రావెల్ తీయాలి. ఇలా చేస్తే ఎకరం పరిధిలో 2 వేల లారీల గ్రావెల్‌కు మించి రాదు. అయితే 25 మీటర్లు(75 అడుగుల) కంటే ఎక్కువ లోతుకు వెళ్లి గ్రావెల్ తవ్విన ఉదంతాలు వైసీపీ పాలనలో వెలుగు చూశాయి. ఇలా చేయడం వల్ల ఎకరానికి సుమారు 9వేల లారీల వరకు మట్టిని తవ్వారు. దీని వల్ల ఎకరానికి సుమారు రూ.4.50 కోట్ల మేరకు ఆదాయం సమకూరుతుంది. లారీ గ్రావెల్ బహిరంగ మార్కెట్‌లో రూ.5,500 వరకు ఉండటంతో నిత్యం రూ.లక్షల్లో దోచేసుకున్నారు. కొంతమంది వైసీపీ నాయకులు చేబ్రోలు మండల పరిధిలో భూములు కొనుగోలు చేసి గ్రావెల్ తవ్వకాల కోసం ఎన్‌వోసీలకు దరఖాస్తు చేసుకుంటే వారి వద్ద కూడా వైసీపీ కీలకనేత తన పర్సంటేజీని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ.25 లక్షల వరకు డిమాండ్ చేయడంతో భూములు తీసుకున్న వారు బెంబేలెత్తిపోయారు. లేకుంటే గ్రావెల్‌లో 50 శాతం వాటా డిమాండ్ చేసేవారు. తన అక్రమాలకు అడ్డుచెప్పిన పలువురు అధికారులపై సస్పెన్షన్లు, బదిలీల వేటు వేయించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే రోజు వరకు కూడా ఇక్కడ అక్రమ తవ్వకాలు ఆగలేదంటే పరిస్థితి ఎలా ఉండేదో కళ్లకు కడుతున్నది. చేబ్రోలులో ప్రైవేటు భూములే కాకుండా ఇనాం, అసైన్‌మెంట్, స్వాతంత్ర్య సమరయోధులకు కేటాయించినవి, దేవదాయ శాఖ భూములు కూడా ఉన్నాయి. వీటిల్లో ఏ ఒక్క వాటిని వదిలి పెట్టలేదు. ఎవరైనా అధికారులు అడ్డు చెబితే వారిపై లేనిపోని ఫిర్యాదులను చేసి సస్పెన్షన్ చేయించేవారు. ఒక తహసీల్దార్‌ని ఇలానే సస్పెన్షన్ చేయించడం అప్పట్లో కలకలం రేకెత్తించింది. అడ్డు చెప్పిన సొంత పార్టీ వారిపై కూడా కేసులు పెట్టించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

నాడు నేడు.. వారే

- వైసీపీ అధికారులకే ప్రాధాన్యం
- వీరి పోస్టింగ్‌ల కోసం టీడీపీ నేతల కృషి

నరసరావుపేట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మారింది.. కానీ అధికారులు మారలేదు. నాటి వైసీపీ ప్రభుత్వంలో, నేడు కూటమి ప్రభుత్వంలోనూ వారికే ప్రాధాన్యం. ఎన్నికల ముందు వైసీపీతో అంటకాగిన అధికారులకే ప్రస్తుతం కూడా ప్రాధాన్యం దక్కుతోంది. వైసీపీ హయాంలో కొంతమంది అధికారులను వీఆర్‌లో.. లూప్‌లైన్‌లో.. ప్రాధాన్యం లేని పోస్టుల్లో ఉంచారు. ఇప్పుడు కూడా వీరికి న్యాయం జరిగే పరిస్థితులు కానరావడంలేదు. బదిలీల్లో తనకు అవకాశం కల్పించాలని ముఖ్య నేతలను ఓ అధికారి కోరగా వద్దులే అనడంతో ఆ అధికారి ఖంగుతిన్నారు. ఇక గతంలో వైసీపీ ఎమ్మెల్యేతో అంటకాగడంతో పాటు ఆయనకు అనుచరుడిగా జిల్లా కేంద్రంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఓ అధికారినే కొనసాగించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఆయనకు డిప్యూటేషన్ గడువు పొడిగించాలని, ఆ అధికారిని వెంటపెట్టుకుని మరీ టీడీపీ ముఖ్య నేత మంత్రి వద్దకు తీసుకెళ్లినట్లు తెలిసింది. నిధులు దుర్వినియోగం, వైసీపీ నేతల బిల్లులు చెల్లింపుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ అధికారికి అందలం కల్పించే ప్రయత్నాలు జరుగుతుండటం టీడీపీలో కొందరు నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. గతంలో టీడీపీ మద్దతుదారులుగా ఉన్న కాంట్రాక్టర్లకు గత ఐదేళ్లలో బిల్లులు చెల్లించలేదు. టీడీపీ తిరిగి అధికారం లోకి వచ్చినా సదరు బిల్లులు చెల్లిందుకు అంగీకరించకపోగా వైసీపీ కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపు ప్రక్రియను తాజాగా పూర్తి చేసిన అధికారిని కొనసాగించేందుకు నేతలు చేస్తున్న ప్రయత్నాలపై టీడీపీ శ్రేణుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సాగుకు.. ఊపు

- ఆశాజనకంగా వర్షాలు
- శ్రీశైలానికి పోటెత్తుతున్న వరద
- విస్తృతంగా పత్తి సాగు చేపట్టిన రైతులు



నరసరావుపేట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి. కృష్ణమ్మ కరుణించింది. జలాశయాలకు భారీగా వరద నీరు వస్తుండటంతో నాగార్జునసాగర్ ఆయకట్టులో సాగుపై ఆశలు చిగురిస్తున్నాయి. జిల్లా అంతటా రైతులు విస్తృతంగా పంటలు సాగు చేస్తున్నారు. జిల్లా సాధారణ వర్షపాతం 220.4మీమీ కాగా 194.9మీమీ వర్షపాతం నమోదైంది. వర్షాలకు సాగు చేసిన పంటలు కళకళ లాడుతున్నాయి. వారంరోజుల్లో కురిసిన వర్షాలతో రైతులు విస్తృతంగా పత్తి సాగు చేపట్టారు. ఇప్పటికి పత్తి 65,557 ఎకరాల్లో పంటలు సాగైనట్లు వ్యవసాయశాఖ ప్రకటించింది. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణంలో ఇప్పటికి 15శాతం నమోదైంది. వర్షాలు ఆశాజనకంగా ఉండటంతో పొలాలను సిద్ధం చేసి పత్తి విత్తనాలు నాటుతున్నారు. మరోవైపు మిరప నారు పెంపకం విస్తృతంగా చేపట్టారు. ఈ ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 4,31,165 ఎకరాలు కాగా ఇప్పటివరకు 66,747 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. పత్తి సాధారణ విస్తీర్ణం 2,67,965 ఎకరాలు కాగా 65,557 ఎకరాల్లో సాగైంది. అపరాలు తదితర పంటలు కేవలం 1,190 ఎకరాల్లో సాగు చేశారు.



పత్తి విత్తనాలు నాటుతున్న మహిళలు

జలాశయాలకు వరద

ఆల్‌మట్టి, నారాయణ్‌పూర్, జూరాల, తుంగభద్ర ప్రాజెక్టుల గేట్లను ఎత్తి దిగువకు 2 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు విడుదల చేస్తున్నారు. వరద ప్రవాహం ఇలానే కొనసాగే శ్రీశైలం జలాశయం వారం రోజుల్లో నిండుతుందని జలవనరుల శాఖ అంచనా. శ్రీశైలానికి గురువారం 1,60,798 క్యూసెక్కుల నీరు చేరింది. ఆల్‌మట్టి నుంచి దిగువకు 2,11,686 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అదే స్థాయిలో నారాయణ్‌పూర్, జూరాల ప్రాజెక్టుల నుంచి కూడా నీటిని విడుదల చేస్తున్నారు. తుంగభద్ర జలాశయం నుంచి 23,647 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శుక్రవారం నాటికి శ్రీశైలం జలాశయానికి రెండు లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు వస్తుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 90.75 టీఎంసీల నీటి నిల్వలు శ్రీశైలం జలాశయంలో ఉన్నాయి. ఈ జలాశయం పూర్తిగా నిండాలంటే మరో 130.06 టీఎంసీల అవసరం. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా గురువారం సాయంత్రానికి 856 అడుగులకు చేరుకుంది. ఆశాజనకంగా జలాశయాల్లో నీటి నిల్వలు ఉండటంతో సాగర్ ఆయకట్టు రైతులు సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు.

రషీద్ హత్యలో వైసీపీ పాత్ర

- అద్దంకిలో వినుకొండ పోలీసుల సోదాలు
- వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి సహా పలువురు పరారీ
- అనుమానితులకు ఓ వైసీపీ నేత ఆశ్రయం కల్పించినట్లు ఆరోపణలు

వినుకొండ టౌన్, అద్దంకి, జూలై 25: వినుకొండలో ఈ నెల 17న జరిగిన రషీద్ హత్యలో వైసీపీ శ్రేణుల పాత్ర ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రషీద్‌ను టీడీపీ వర్గీయులే హత్య చేశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్న క్రమంలో వైసీపీ యువకుల సంబంధం చర్చనీయాంశమైంది. ఇద్దరి స్నేహితుల మధ్య పాతకక్షల నేపథ్యంలో జరిగినట్లు పోలీసులు చెప్తున్నా కాదంటూ వైసీపీ నేతలు టీడీపీ నేతలపై ఆరోపిస్తుండగా అసలు రషీద్ హత్య సంఘటనతో అద్దంకి ప్రాంత వైసీపీ నేతల పాత్ర ఉందన్న విషయం బయటకు పొక్కడం స్థానికంగా సంచలనంగా మారింది. అదే సమయంలో హత్యతో సంబంధం ఉందని భావిస్తున్న యువకులు సంఘటన జరిగిన ప్పటి నుంచి పరారీలో ఉండటం అనుమానాలకు బలం చేకూరుస్తోంది. హత్య చేసిన యువకుడు గతంలో వైసీపీ కార్యకర్తగా ఉన్న సమయంలో అద్దంకికి చెందిన వైసీపీ కార్యకర్తలతో సంబంధాలున్నట్లు సమాచారం. అదే సమయంలో అద్దంకి ప్రాంత కార్యకర్త ఒకరు వైసీపీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి వినుకొండకు చెందిన యువకులతో సంబంధాలు ఏర్పర్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ బంధంతోనే వినుకొండలో హత్య జరిగిన సమయంలో అద్దంకి ప్రాంతానికి చెందిన యువకులు కూడా తమ వంతు సహకారం అందించినట్లు అనుమానాలున్నాయి. ఈ క్రమంలో రషీద్ హత్యలో అద్దంకి ప్రాంత యువకుల పాత్ర ఉన్నట్లు వినుకొండ పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే పోలీసులు అద్దంకి పట్టణంతో పాటు, యువకుల స్వగ్రామం కూడా వెళ్లి విచారణ చేసినట్లు తెలుస్తుంది. హత్య చేసిన యువకుడితో సంబంధం ఉందని ఆరోపణలు ఎదురుక్కొంటున్న యువకులకు అద్దంకిలోని ఓ వైసీపీ నేత ఆశ్రయం కల్పించినట్లు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే వినుకొండ పోలీసుల విచారణలో ఆ యువకుల సెల్‌టవర్ లోకేషన్ సదరు నేతకు చెందిన భవనం వద్ద చూపించడంతో అక్కడ కూడా సోదాలు చేసినట్లు తెలుస్తుంది. అయితే అప్పటికే ఆ యువకులు మకాం మార్చినట్లు తెలుస్తుంది. అద్దంకికి చెందిన వైసీపీ కార్యకర్తల ప్రమేయం ఉందన్న విషయంతోపాటు వినుకొండ పోలీసులు సోదాలతో పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధిగా చెప్పుకునే యువకుడు శింగరకొండ దేవస్థానంలో అవుట్ సోర్సింగ్ సిబ్బందిగా కూడా పనిచేస్తుండగా హత్య జరిగిన రోజు నుంచి అతడు విధులకు హాజరుకావడం లేదని తెలిసింది. శింగరకొండలోనే ఏడాదిగా వడ్రంగి పని చేసుకుంటూ జీవనం సాగించే మరో యువకుడు, మరో ఇద్దరు యువకులకు కూడా రషీద్ హత్యతో సంబంధాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హత్య చేసిన యువకుడు టీడీపీ సానుభూతిపరుడని వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్న సమయంలో హత్య చేసిన యువకుడితో పూర్తి సంబంధాలు కొనసాగిస్తూ ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకులు అందరూ అద్దంకి నియోజకవర్గ వైసీపీలో యాక్టివ్‌గా ఉండే కార్యకర్తలు కావడం హాట్ టాపిక్‌గా మారింది.

మరో ఆరుగురి అరెస్టు

రషీద్ హత్య కేసులో ఆరుగురినిను అరెస్టు చేసినట్లు వినుకొండ సీఐ సాంబశివరావు తెలిపారు. ఎస్ఐ కృష్ణారావుతో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుల వివరాలను ఆయన ప్రకటించారు. నరసరావుపేట బరంపేటకు చెందిన పఠాన్ అబూబకర్ సిద్ధిక్, వినుకొండ సీతయ్యనగర్ చెందిన కొమ్ము వెంకట సాయి, నిమ్మలభావి బజార్‌కు చెందిన కొమ్ము ఏడుకొండలు, బైలబోయిన అనిల్, ఇస్లాంపేటకు చెందిన షేక్ రోహిత్(షోహెల్), ప్రకాశం జిల్లా పంగులూరు మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన పల పార్తి సుమంత్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి రిమాండ్ విధించినట్లు తెలిపారు.



రషీద్‌పై దాడి చేస్తున్నప్పటి దృశ్యం (ఫైల్)

పోలవరం.. మూడేళ్లలో పూర్తి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం సకాలంలో పూర్తి చేయకపోగా.. నాశనం చేసిందని.. దరిమిలా రూ.30 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుపై తీర్మానం చేసి కేంద్రానికి పంపే నిమిత్తం గురువారం సాయంత్రం అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారు. రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని, ఇందుకు కేంద్రం సహకరించాలని ఈ సందర్భంగా తీర్మానించారు. పోలవరం పూర్తిచేసే బాధ్యతను కేంద్రం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 'ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే 960 మెగావాట్ల జల విద్యుత్కేంద్రం ఉత్పత్తిలోకి వచ్చేది. అది అందుబాటులోకి రాకపోవడం వల్ల చాలా ఎక్కువ ధరకు బయట నుంచి కరెంటు కొనాల్సి వస్తోంది. పంటలకు కూడా ప్రాజెక్టు నీరు అందుబాటులోకి రాలేదు. ఇవన్నీ లెక్కవేస్తే నష్టం రూ.30 వేల కోట్ల వరకు తేలుతోంది' అని చంద్రబాబు అన్నారు. ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల కాంటూరు.. మలిదశలో 45.72 మీటర్ల కాంటూరులో నిర్మాణాలంటూ సందేహాలకు తావివ్వకుండా.. గరిష్ఠ నీటి నిల్వ 196.40 టీఎంసీ మేర ప్రాజెక్టు నిర్మాణం సాగాలని.. ఆ మేరకు కేంద్రం సహకరించి నిధులివ్వాల్సిందిగా కోరదామని చెప్పారు. 'కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని కేంద్ర జల సంఘం చైర్మన్ కుశ్వీందర్ వోహ్రా తీసుకున్న నిర్ణయం మేరకు.. కేంద్రం స్పందించి.. సకాలంలో ఆదేశాలు జారీ చేయాలి. కేంద్రం త్వరితగతిన నిర్ణయం తీసుకుంటే.. ఈ ఏడాది నవంబరు నుంచే పనులు ప్రారంభించే వీలుంటుంది' అని చంద్రబాబు చెప్పినట్లు సమాచారం.

> పోలవరం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం శుభపరిణామం. రాష్ట్రానికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు.
>
> జగన్ వచ్చాక ఎగువ కాఫర్ డ్యాం పనులు చేయకుండా గ్యాప్‌లను అలాగే వదిలేయడంతో 2020 వరదలకు భారీ గుంతలు ఏర్పడి డయాఫ్రం వాల్ దెబ్బతింది. పీపీఏ సూచించినా పూర్తి నిర్లక్ష్యం చేశారు. రెండేళ్లపాటు పనులే చేపట్టలేదు.

వెంటనే తిప్పికొట్టాలి..: తప్పుడు ప్రచారం చేయడంలో వైసీపీ ఆరితేరిందని, ఉపేక్షించకుండా అవసరమైన సందర్భాల్లో మంత్రులు తక్షణం వాటిని తిప్పికొట్టాలని కేబినెట్ నిర్ణయించింది. '2019 ఎన్నికల ముందు జగన్‌పై జరిగిన కోడి కత్తి దాడిని మనం పెద్ద సీరియస్‌గా తీసుకోలేదు. అలాగే బాబాయి హత్యను వాళ్ళు చేసి మనపై తోసివేసినా మనం అంత బలంగా స్పందించలేదు. వాటి ప్రభావం ఉండదనుకున్నాం. కానీ అవి ప్రభావం చూపాయి. ఈసారి ఎన్నికల ముందు జగన్‌పై గులకరాయి దాడి జరిగిన వెంటనే మనం స్పందించి అది డ్రామా అని విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాం. పెద్దఎత్తున ప్రచారం చేశాం. అప్పటికే జగన్ వ్యవహారాలు వారికి అర్థమై గులకరాయి దాడిని నమ్మలేదు. కొద్ది రోజుల క్రితం వినుకొండలో ఇద్దరు వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగి అందులో ఒకరు హత్యకు గురైతే.. జగన్ దానిని మన పార్టీకి పూయాలని చూశారు. రాష్ట్రంలో 36 రాజకీయ హత్యలు జరిగాయంటూ ఢిల్లీ వెళ్లి యాగీ చేయాలని చూశారు. చనిపోయిన వారి పేర్లు ఇవ్వాలని జాతీయ మీడియా అడిగితే సమాధానం చెప్పలేక జగన్ వెళ్లిపోయారు. ఇటువంటివి మనం కూడా అందుకోవాలి. ప్రతి దుష్ప్రచారాన్నీ తిప్పికొట్టాలి' అని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ శ్రేణులు ప్రతీకార దాడులకు, కక్ష సాధింపు చర్యలకు దిగవద్దని తాను పదేపదే ఉద్దేశపూర్వకంగానే చెబుతున్నానని అన్నారు. 'జగన్ మనపై ఎన్నో దాడులు చేశాడు. చేయాల్సినంత అరాచకం చేశాడు. కానీ మళ్లీ గెలవగలిగాడా? వాళ్లు చేసిన అరాచకానికి చట్టప్రకారం శిక్ష పడేలా చూద్దాం. చట్టాన్ని మన చేతుల్లోకి తీసుకోవడం ఎందుకు? చట్టం తన పని తాను చేసుకుంటుంది' అని వ్యాఖ్యానించారు. కాగా... గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాన్ని కేబినెట్ ధ్రువీకరించింది.

ప్రతి మంత్రికి ఎంబీఏ ఎగ్జిక్యూటివ్

▸ ప్రతి పేషీలో 8 మంది ఉద్యోగులు

కేబినెట్‌లోని ప్రతి మంత్రికీ ఎంబీఏ చదివిన ఒక ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌ను పాలనా వ్యవహారాల్లో సహాయకారిగా నియమించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మంత్రుల పేషీల్లో ఉండాల్సిన సిబ్బందికి సంబంధించిన ప్రతిపాదనలను కేబినెట్ సమావేశంలో ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలపాల్సి ఉండడంతో గురువారంనాటి సమావేశంలో సంబంధిత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించారు. దీని ప్రకారం ప్రతి పేషీకి 8 మంది చొప్పున సిబ్బందిని మంజూరు చేశారు. ఇందులో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పోస్టు కూడా ఉంది. గతంలో ఈ పదవి లేదు. దీనిని కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేస్తారు. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసి సూచనలు, సలహాలు ఇవ్వడం కోసం ఈ పోస్టును కొత్తగా సృష్టించారు. మంచి వారిని చూసి పేషీల్లో సిబ్బందిగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంత్రుల కార్యాలయాల్లో ఆరోగ్యకర వాతావరణం ఉండాలని, శాఖాపరమైన అంశాలపై వెంటనే ప్రతిస్పందించే వారిని చూసి పెట్టుకుంటే ఫలితాలు బాగా ఉంటాయని తెలిపారు.



990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్!

▸ నిర్మాణానికి అనుమతివ్వండి

▸ పోలవరం తొలి దశ పనులకు తక్షణమే రూ.12,157 కోట్లివ్వండి

▸ కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర కేబినెట్ తీర్మానం

అమరావతి, జూలై 25(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ నిర్మాణంలో అత్యంత కీలకమైన డయాఫ్రంవాల్ దెబ్బతిన్నందున రూ.990 కోట్లతో కొత్త వాల్‌ను నిర్మించేందుకు రాష్ట్ర కేబినెట్ కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరింది. ప్రాజెక్టు తొలిదశ పనులు పూర్తిచేసేందుకు తక్షణమే రూ.12,157.53 కోట్లు అడ్వాన్సుగా విడుదల చేయాలని అభ్యర్థించింది. ఈ మేరకు తీర్మానం ఆమోదించింది. గురువారమిక్కడ వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంజరిగింది. 41.15 మీటర్ల కాంటూరులో తొలి దశ సవరించిన అంచనా వ్యయాన్ని కేంద్రం రూ.30,436.95 కోట్లకు ఆమోదించిందని గుర్తుచేసింది. ఇందులో ఇంకా రూ.12,157.53 కోట్లు రావలసి ఉన్నందున ఈ మొత్తాన్ని అడ్వాన్సు రూపంలో ముందస్తుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఇలా ముందస్తుగా నిధులు మంజూరు చేయడం దల్ల దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు నిర్మాణాన్ని పట్టాలెక్కించి త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుంటుందని పేర్కొంది. ఇక ప్రాజెక్టు రెండోదశలో 45.72 మీటర్ల కాంటూరులో 194.60 టీఎంసీలు నిల్వ చేసేలా పనులు చేపట్టేందుకు అంచనాలు సవరించాలని కోరింది. సవరించిన అంచనా వ్యయాన్ని త్వరలోనే కేంద్రానికి అందజేస్తామని తీర్మానంలో వెల్లడించింది. 'ఈ నెల 3న కేంద్ర జలసంఘం చైర్మన్ కుశ్వీందర్ వోహ్రా ఆధ్వర్యంలో అంతర్జాతీయ నిపుణులతో, రాష్ట్ర ప్రభుత్వం, సెంట్రల్ సాయిల్-మినరల్స్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్ఎంఆర్ఎస్), కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు, కేంద్ర జలశక్తి శాఖ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో పాత డయాఫ్రం వాల్‌కు మరమ్మతులు చేసే బదులు కొత్తది నిర్మించాలన్న నిర్ణయం జరిగింది. ఈ నేపథ్యంలో కొత్త వాల్ నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇవ్వాలి. అలాగే పోలవరం ఎడమ కాలువ, కుడి కాలువల ద్వారా 8,123 క్యూసెక్కులు, 11,654 క్యూసెక్కుల వరద ప్రవాహ సామర్థ్యంతో నిర్మాణాలను చేపడతామని సమగ్ర ప్రాజెక్టు నివేదికలో పేర్కొన్నాం. ఇప్పుడు రెండు కాలువల ప్రవాహ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంచేందుకు అనుమతి ఇవ్వండి. ప్రాజెక్టు నిర్మాణంపై కేంద్ర పర్యావరణ, అటవీశాఖ తరచూ స్టాప్ వర్క్ ఆర్డర్ ఇస్తుండడం.. నిర్మాణానికి ఆటంకంగా మారింది. అందుచేత నిర్మాణ పనులపై నిషేధాన్ని శాశ్వతంగా ఎత్తివేయాలి' అని విజ్ఞప్తి చేసింది. కేబినెట్ ఇంకా ఏమని తీర్మానించిందంటే..

ఈ ఐదేళ్లలో విధ్వంసం..

2014-19 మధ్యకాలంలో పోలవరం ప్రగతి పరుగులు తీసింది. 2019 మేనాటికి 72శాతం పనులు పూర్తి చేశాం. కానీ 2019-24 మధ్య కాలంలో ప్రాజెక్టు విధ్వంసానికి గురైంది. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎగువ కాఫర్ డ్యాం పనులు పూర్తి చేయలేదు. పీపీఏ సూచించిన రెండు గ్యాప్‌లు పూడ్చలేదు. 2019, 20ల్లో పనులే చేపట్టలేదు. భూసేకరణ పూర్తి చేయలేదు. గ్యాప్‌లు పూడ్చకపోవడంతో.. గోదావరి వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతింది. ప్రధాన డ్యాం పునాదులకు సమీపంలో భారీగుంతలు పడ్డాయి.

భారీ వరద కారణంగా ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యాం గ్యాప్-1 వద్ద భారీగోతులు ఏర్పడ్డాయి. గ్యాప్-2 ప్రాంతంలోనూ భారీ గుంతలు పడ్డాయి. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలలో భారీగా సీపేజీ ఎగదన్నుతోంది. 500 మీటర్ల మేర నిర్మించిన గైడ్‌బండ్ కుంగిపోయింది. 2020 గోదావరి వరదల తర్వాత ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు నాలుగేళ్ల పాటు ముందుకు కదలకుండా నిలిచిపోయాయి. ప్రాజెక్టు సకాలంలో పూర్తికాక.. సాగు నీరందక రైతులు రూ.3,700 కోట్ల మేర పంట నష్టపోయారు. జలవిద్యుత్కేంద్రం సకాలంలో పూర్తికానందున 3,000 కోట్లు నష్టం వాటిల్లింది.

30 లక్షల ఎకరాలకు సాగునీరు..

పోలవరం ప్రాజెక్టును 194.6 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మించాలని నిర్ణయించాం. దీనివల్ల 23.5 లక్షల ఎకరాల పాత ఆయకట్టును స్థిరీకరించడమే గాక కొత్తగా 7.2 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురావచ్చు. తాగునీటి అవసరాలకు 4.9 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాలకు 18.5 టీఎంసీలు వినియోగించుకునే అవకాశం ఉంది. జల విద్యుత్కేంద్రం ద్వారా 960 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి అవుతుంది. పోలవరం నిర్మాణ బాధ్యతను పూర్తిగా తీసుకుంటానని బడ్జెట్‌లో ప్రతిపాదించినందుకు కేంద్ర పభుత్వానికి ధన్యవాదాలు. 45.72 మీటర్ల కాంటూరు మేరకు 194.60 టీఎంసీల పూర్తి సామర్థ్యంతో నిర్మించాలన్న నిర్ణయానికి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇందుకు కేంద్రం పూర్తిగా సహకరించి అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయాలి.

డీటీ, ఐటీ వినియోగంలో

ట్రాన్స్‌కోకు అవార్డులు

అమరావతి, జూలై 25(ఆంధ్రజ్యోతి): డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, ఐటీ వినియోగంలో ట్రాన్స్‌కోకు సౌత్ గౌవ్‌టెక్ సింపోజియం అవార్డులు దక్కాయి. వినియోగదారుల విద్యుత్తు వాడకానికి సంబంధించి మీటరు రీడింగ్ అప్లికేషన్లలో ఐటీ వినియోగానికి గాను సౌత్ గౌవ్ టెక్ 2024 అవార్డు దక్కింది. ఐటీ రంగానికి సంబంధించి ట్రాన్స్‌కో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ టెక్నాలజీలోనూ ఈ అవార్డును దక్కించుకుంది. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ నాయకత్వంలోని అధికారుల బృందం హైదరాబాద్‌లో బుధవారం రాత్రి సౌత్ గౌవ్ టెక్ సింపోజియంలో అవార్డులను అందుకుంది. డిజిటల్ ట్రాన్స్‌మిషన్ ఎక్సలెన్స్ విభాగంలో జాయింట్ మీటర్ రీడింగ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, ఐటీ ఇన్నోవేషన్స్‌లో ఏపీ ట్రాన్స్‌కో అనుసరిస్తున్న విధానాలపై అవార్డు దక్కింది. ఈ అవార్డులను దక్కించుకున్నందుకు సీఎం చంద్రబాబు గురువారం ఇంధన శాఖ అధికారులను అభినందించారు.

సీజనల్ వ్యాధులపై

కట్టుదిట్టమైన చర్యలు

▸ ఆరోగ్యశాఖ కమిషనర్ హరికిరణ్ ఆదేశాలు

అమరావతి, జూలై 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ కమిషనర్ సి.హరికిరణ్ ఆదేశించారు. గురువారం మంగళగిరి ఏపీఐఐసీ భవనంలో ఆరోగ్యశాఖ అధికారులతో సీజనల్ వ్యాధులపై ఆయన సమీక్ష నిర్వహించారు. అన్ని ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు అవగాహన, ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని చెప్పారు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా ప్రబలేందుకు అవకాశమున్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. డయేరియాపై 24 గంటలూ పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులపై

అక్రమ కేసుల ఎత్తివేతపై హర్షం

విజయవాడ, జూలై 25(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలపై వైసీపీ ప్రభ్వుత్వం బనాయించిన అక్రమ కేసులను రద్దు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు గురువారం అసెంబ్లీలో ప్రకటించడంతో ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం(ఏపీసీపీఎస్ఈఏ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరుకొండ సతీష్, సీ మరియదాస్, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, హృదయరాజు వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ నిరంకుశ నిర్ణయాలను ప్రశ్నించినందుకు ఉద్యోగులు, అధికారులపై కేసులు నమోదు చేసిన విషయాన్ని శాసనభ సాక్షిగా ప్రపంచానికి తెలిపినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఐక్యవేదిక చైర్మన్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో సీపీఎస్ ఉద్యోగులపై నమోదైన కేసులను ఎత్తివేస్తున్నట్లు సీఎం అసెంబ్లీలో ప్రకటించడాన్ని ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం (ఏపీసీపీఎస్ఈఏ-ఏపీజీఈఏ జేఏసీ అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాజీ పఠాన్, కరిమి రాజేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన జీపీఎస్ చట్టాలను కూడా అసెంబ్లీ వేదికగా రద్దు చేయాలని కోరారు.

పంచాయతీ నిధులు గోల్‌మాల్

- రూ.40 లక్షలు స్వాహా చేసిన గతంలో పనిచేసిన కార్యదర్శి
- వైసీపీ హయాంలో ఆ పార్టీ నేత అండదండలతోనే..

బాపట్లరూరల్, జూలై 24 : బాపట్ల మండలం పడమర బాపట్ల గ్రామ పంచాయతీ నిధులను గతంలో పనిచేసిన ఓ కార్యదర్శి గోల్ మాల్ చేశారు. సుమారు రూ.40 లక్షలకుపైగా స్వాహా చేసినట్లుగా ఉన్నతాధికారులు గుర్తించారు. సదరు కార్యదర్శి అయిన దాసరి వెంకటేశ్వరరావు వేరే పంచాయతీకి బదిలీపై వెళ్ళిన రెండేళ్ళ తర్వాత ఈ అక్రమాలు బయటపడ్డాయి. 2016 నుంచి 2022 జూలై వరకు పడమర బాపట్ల పంచాయతీ కార్యదర్శిగా డీ. వెంకటేశ్వరరావు పనిచేశారు. ఈ పంచాయతీతో పాటుగా ఆసోదివారిపాలెం, మురుకొండపాడు పంచాయతీల కార్యదర్శిగానూ ఆయన వ్యవహరించారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే స్థానిక వైసీపీ నేత అండదండలతో అవినీతి, అక్రమాలలో చెలరేగిపోయారు. పంచాయతీలలో వసూళు చేసిన ఆస్తి పన్ను, ఇంటిపన్నుల సొమ్మును పూర్తిగా మండల కార్యాలయంలో జమ చేయకుండా చాలా వరకు నగదును స్వాహా చేసి, ఏడాదికి ఆస్తి పన్ను రూపంలో రూ.7లక్షలు వసూళ్ళు కాగా రూ.1.50 లక్షలు మాత్రమే వచ్చినట్లు తప్పుడు లెక్కలు చూపించారు. అదేవిధంగా లేఅవుట్‌లు నుంచి వసూళ్ళు చేసిన లక్షల రూపాయల ఫీజును గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతాలో జమ చేయకుండా సొంతానికి వాడుకున్నాడు. భవనాల నిర్మాణ ప్రణాళికల అనుమతికి వచ్చిన సొమ్మును సైతం దోచుకున్నాడు. 2022 ఆగస్టున కర్లపాలెం మండలం తుమ్మలపల్లి పంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్ళారు. అతని స్థానంలో పడమర బాపట్ల కార్యదర్శిగా రవికృష్ణ బాధ్యతలు చేపట్టారు. అతనికి దస్త్రాలు అప్పగించలేదు. దీనిపై రవికృష్ణ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అతని అక్రమాలపై ఉన్నతాధికారులకు పంచాయతీ ప్రజలు ఫిర్యాదులు అందించటంతో స్పందించిన జిల్లా అధికారులు ప్రాథమిక పరిశీలన చేయగా లక్షలలో గ్రామపంచాయతీ నిధులు దారిమళ్ళినట్లు గుర్తించారు. నిధుల స్వాహాపై విచారణ చేయాలని డీఎల్పీవో పులి శరత్‌బాబుకు డీపీవో రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.

ర్యాగింగ్ ఘటనపై న్యాయాధికారుల విచారణ

నరసరావుపేట లీగల్/ గుంటూరు, జూలై 25: పట్టణంలోని ఓ కళాశాలకు చెందిన వసతి గృహంలో జరిగిన ర్యాగింగ్‌పై స్థానిక న్యాయాధికారులు గురువారం కళాశాల వసతిగృహంలో విద్యార్థులను విచారించారు. 13వ అదనపు జిల్లాసెషన్స్ న్యాయాధికారి ఎం.సత్యశ్రీ, మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి టీ.ప్రవల్లికలు గురువారం కళాశాల బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కళాశాల యాజమాన్యం ఏ చర్యలు తీసుకుందో వివరించ వలసిందిగా నోటీసులు జారీ చేయమని వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డిని ఆదేశించారు.

నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాల హాస్టల్లో ఎన్‌సీసీ క్యాడెట్‌ల ర్యాగింగ్ ఘటనపై అక్కడి పోలీసులు దర్యాప్తు కొనసాగుతోందని ఎన్‌సీసీ గ్రూపు గుంటూరు హెడ్‌క్వార్టర్స్ కమాండర్ కల్నల్ ఎస్ఎం.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనలో క్యాడెట్‌ల పాత్ర ఉందని తేలితే కఠిన చర్యలు చేపడతామన్నారు. అలానే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకొంటామని కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ తెలిపారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

- ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రథమ ప్రాధాన్యమివ్వండి
- పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు
- వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ

శావల్యాపురం, జూలై 25: గ్రామీణ పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. శావల్యాపురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న సేవలు, సీజనల్ వ్యాధుల నుంచి పాటిస్తున్న జాగ్రత్తలు, పీహెచ్‌సీ రికార్డులు, రోజువారీ ఓపీలు, మందుల నిల్వలు, ల్యాబ్ పరీక్షలు, సాధారణ కాన్పుల వివరాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలను చేపట్టాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణలపై గ్రామాల్లోని ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పీహెచ్‌సీలో సాధారణ కాన్పుల సంఖ్యను పెంచాలని, మందుల కొరత లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ల్యాబ్ పరీక్షలకు వినియోగించే రసాయనాలను భద్రపరుచుకొనేందుకు ఫ్రిజ్ అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నామని వైద్యాధికారి రాధాకృష్ణన్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని, తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాల అమలు తీరు, మౌలిక వసతుల ఏర్పాట్ల గురించి ఎంపీడీవో కొర్రపాటి కవితాచౌదరి, ఈవోపీఆర్డీ సుగుణలను అడిగి తెలుసుకున్నారు. రోజుకో గ్రామం చొప్పున ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి ఉన్నతమైన సేవలందించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో మక్కెన పద్మావతి, ఆర్డీవో సరోజినీదేవి, డీటీలు వెంకటనాగరాజు, నాసరయ్య, పంచాయతీకార్యదర్శి మహేందర్, వీఆర్వో రాధ పాల్గొన్నారు.

నకి'లీలలు'

- ఫోర్జరీ పత్రాలతో జీడీసీసీ బ్యాంకులో రుణాలకు దరఖాస్తు
- అధికారుల పరిశీలనలో వెలుగులోకి..
- నడిగడ్డ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు, అప్పటి వినుకొండ మత్స్యశాఖ అధికారిపై కేసు


1980 నాటి ఓరిజనల్ బైలా, ఫోర్జరీ సంతకాలతో నకిలీ బైలా

వినుకొండటౌన్, జూలై 25: వినుకొండ మండలం నడిగడ్డ మత్స్యకార సహకార సంఘంలోని కొందరు నకిలీ పత్రాలతో గుంటూరు జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో (జీడీసీసీ)పెద్ద మొత్తంలో రుణాలకు ప్రయత్నించగా, వారిపై పల్నాడుజిల్లా మత్స్యశాఖ అధికారి ఫిర్యాదు మేరకు వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసునమోదైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మత్స్యకార సహకార సంఘంలోని సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..

మండలంలోని నడిగడ్డ మత్స్య సహకార సంఘం 1980లో ఏర్పడింది. ప్రతి ఐదేళ్లకోసారి ఆ సంఘానికి ఎన్నికలు జరుగుతుంటాయి. 2023 ఏప్రిల్ 11న నడిగడ్డ గ్రామానికి చెందిన దేవర రత్నయ్య ఆ సంఘానికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఆయన అప్పటి వినుకొండ మత్స్యశాఖ అధికారి కిరణ్ కుమార్‌తో కుమ్మక్కై 1980లోని బైలాకి బదులు, నకిలీ బైలా పత్రాలు సృష్టించి, ఫోర్జరీ సంతకాలతో పెద్ద మొత్తంలో రుణాలు పొందేందుకు 2023 అక్టోబరు 25న గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో దరఖాస్తు చేశారు. బ్యాంకు అధికారులు రుణ దరఖాస్తు పత్రాలను పరిశీలనకు జిల్లా అధికారులకు పంపడంతో నకిలీ విషయం వెలుగులోకి వచ్చింది. 1980 సంవత్సరం బైలాకు, రుణాలకు దరఖాస్తుచేసిన బైలాకు తేడా ఉండడంతో జిల్లా అధికారులు నడిగడ్డ సహకార సంఘం సభ్యులోని కొందరిని రహస్యంగా విచారించారు. దీంతో నకిలీ బైలా విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో పల్నాడుజిల్లా మత్స్యశాఖ జిల్లా అధికారి ఎస్.సంజీవ్, అప్పటి పల్నాడుజిల్లా ఎస్పీ మలికాగార్గ్‌ను కలిసి ఫిర్యాదుచేశారు. దీంతో మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు దేవర రత్నయ్యతో పాటు, అప్పటి వినుకొండ మత్స్యశాఖ అధికారి పీ.ఎస్ కిరణ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

ఈ ఘటనపై జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.సంజీవ్‌ను వివరణ కోరగా.. నకిలీ బైలా, ఫోర్జరీ సంతకాలపై నడిగడ్డ మత్స్యశాఖ సహకార సంఘ అధ్యక్షుడు రత్నయ్య, అప్పటి వినుకొండ శాఖ అధికారి కిరణ్‌కుమార్‌పై 2023 అక్టోబరులో ఫిర్యాదు చేయగా, 2024 జూలై 4న కేసు నమోదు అయిందని ఆయన తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

దొంగ దీక్షలకు తెరలేపిన జగన్‌రెడ్డి

- టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, జూలై 25: అధికారం పోవటంతో జగన్‌రెడ్డి దొంగ దీక్షలకు తెరలేపాడని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆరోపించారు. గురువారం నరరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్‌రెడ్డి ఢిల్లీలో దొంగ దీక్షలు ఆపాలని, వినుకొండలో ఇద్దరు రౌడీషీటర్ల మధ్య జరిగిన గొడవ హత్యకు దారితీయగా దానిని తన రాజకీయ లబ్ధి కోసం వినియోగించుకోవాలని జగన్‌రెడ్డి పావులు కదుపుతున్నారన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి సొంత బాబాయిని హత్యలో ఒక్క విచారణకు అనుమతివ్వని జగన్‌రెడ్డి ఇప్పుడు ఢిల్లీలో కూర్చొని సూక్తులు మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఏనాడూ శాంతి భద్రతలు అదుపులోఉన్న దాఖలాలు లేవన్నారు. అనేక మంది టీడీపీ కార్యకర్తలను అకారణంగా పొట్టన పెట్టుకున్నారన్నారు. వ్యక్తిగత కక్షతో జరిగిన హత్యను రాజకీయంచేసి, టీడీపీపై మోపిన జగన్‌రెడ్డి తన నైజాన్ని మరోమారు వెల్లడి చేసుకున్నాడని ధ్వజమెత్తారు. గడిచిన ఐదేళ్లలో ఏనాడూ ప్యాలెస్ దాటి బయటకు రాని జగన్‌రెడ్డి అధికారం పోగానే రాష్ట్రం తగలబడి పోతోందంటూ గగ్గోలు పెడుతూ దొంగ దీక్షలకు పూనుకున్నాడని, ఆయన ఇలాంటివి ఎన్ని చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో నేడు శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉన్నాయన్నారు. సమావేశంలో యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధనబాబు, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మద్దిరాల గంగాధర్, జాస్తి చంద్రశేఖర్, నరసింహారావు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

- లారీ ఢీకొని ఒకరు.. గుర్తుతెలియని వాహనం ఢీకొని మరొకరు

తాడేపల్లి టౌన్, జులై 25: తాడేపల్లి పట్టణ పరిధిలోని కనకదుర్గమ్మ వారధిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళగిరి టిప్పర్లబజార్, పార్కు రోడ్డు ప్రాంతానికి చెందిన పుల్లంభట్ల పార్థసారధి(18) తన తాతతో కలిసి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంపై విజయవాడ వెళుతుండగా వెనుక నుంచి ఓ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ టైర్ల పడిన పార్థసారధి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తాతకు స్వల్ప గాయాలయ్యాయి. తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాడేపల్లి: తాడేపల్లి పట్టణ పరిధిలోని శ్రీకృష్ణుడి గుడి వద్ద ఉన్న 12వ సచివాలయంలో విధులు నిర్వహించే వీఆర్వో ప్రవీణ్ (36)ను గురువారం కృష్ణాజిల్లా, గుడివాడ మచిలీపట్నం రోడ్డులో సిద్దాంత గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతిచెందాడు. ప్రవీణ్ స్వగ్రామం తుళ్ళూరు మండలం మందడం. ప్రవీణ్‌కు గత సంవత్సరం మేలో వివాహమైంది. తెల్లవారుజామున 2 గంటల సమయంలో స్నేహితుడు ఫోన్ చేయగా ప్రవీణ్ ఇంటి నుంచి వెళ్లినట్లు మృతుడి కుటుంబసభ్యులు తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

మంగళగిరి సిటీ, జూలై 25: మంగళగిరి మండలం కాజ గ్రామ శివారులోని పొలాల్లో ఓ యువకుడు చెట్టుకు ఉరి పోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళగిరిరూరల్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పటమట శ్రీనివాసరావు(36) గురువారం ఉదయం కాజ శివారులోని ఓ వెంచర్ ఖాళీ స్థలాల్లో స్కూటీపై తిరుగుతూ గ్రామస్థులకు కనిపించాడు. కొద్దిసేపటి తర్వాత అటుగా వెళ్లిన స్థానికులకు సదరు యువకుడు చెట్టుకు ఉరి పోసుకుని వేలాడుతూ కనిపించాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, ప్రొబిషనరీ డీఎస్పీ భార్గవి మృతదేహాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. స్కూటీతో పాటు దుస్తుల బ్యాగు, సగం తాగివున్న పురుగుమందు డబ్బాను స్వాధీనంచేసుకున్నారు. మృతుడు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశ ప్రగతిలో ఇస్రో కీలకం

- షార్ డిప్యూటీ డైరెక్టర్ జీ రమేష్‌బాబు


మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ జి.రమేష్‌బాబు

గుంటూరు(విద్య), జూలై 25: దేశ ప్రగతిలో ఇస్రో శాస్త్ర, సాంకేతిక రంగాలు కీలకంగా మారనున్నాయని, శ్రీహరికోటలోని షార్ డిప్యూటీ డైరెక్టర్ జీ.రమేష్‌బాబు తెలిపారు. చౌడవరంలోని ఆర్వీఆర్‌జేసీలో భారత ప్రభుత్వం- ఇస్రో, శ్రీహరికోట సతీష్ ధావన్‌స్పేస్ సెంటర్ - షార్ నేతృత్వంతో నిర్వహిస్తున్న జాతీయ అంతరిక్ష దినోత్సవం, స్పేస్ ఎగ్జిబిషన్ గురువారం ముగిసింది. వివిధ కళాశాల, పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శన తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినచేసిన సమావేశంలో షార్ డిప్యూటీ డైరెక్టర్ జీ రమేష్ బాబు మాట్లాడుతూ భూసర్వే, వనరులు, నిర్వహణ, నావిగేషన్, కమ్యూనికేషన్ సాంకేతిక వ్యవస్థల్లో మెరుగైన ఫలితాల సాధనదిశగా ఇస్రో కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో ఆస్ట్రోనాడ్స్ నుంచి భూమిని రక్షించడానికి, వాటి కక్ష్య మార్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు మురళీమోహన్, జగదీష్ కె. మద్దినేని, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్‌వి శ్రీనివాసరావు, డాక్టర్ టీవీ రమణారెడ్డి, సి.మురళీధరన్, ఎగ్జిబిషన్ కన్వీనర్ డాక్టర్ జీ.రామ్మోహన్‌బాబు పాల్గొన్నారు.

మరుభూమినీ మింగేశారు !

- శ్మశాన స్థలంపై భూబకాసురుల పంజా..
- వాగు పోరంబోకు ఆక్రమించుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు న్యాయం జరిగేనా..?


శ్మశాన భూమిని చదును చేసుకున్న అక్రమార్కులు

కారంపూడి, జూలై 25: భూ ఆక్రమణదారుల దందాకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఆక్రమణకు కాదేదీ అనర్హం అన్నట్లు మరుభూమిని సైతం మింగేస్తున్నారు.మండలంలోని ఒప్పిచర్లలో ప్రధాన రహదారి శ్మశానాల పక్కన వాగు పోరంబోకు ప్రభుత్వ భూమి సర్వే నంబరు 614/బీలో సుమారు 75 సెంట్లు ఉంది. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ స్థలాన్ని ఆక్రమించుకున్నారు. గతంలో ఈ స్థలాన్ని శ్మశానానికి కేటాయించారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు రహదారి పక్కన ఉన్న వాగుపోరంబోకుపై కన్నేసి దొంగ సర్వే నంబరుతో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆక్రమించుకొని రియల్‌దందాకు తెరలేపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ప్రజలు ఆ భూమిని శ్మశానానికి ఇవ్వాల్సిందిగా గతంలో పెట్టిన అర్జీలు కాగితాలకే పరిమితమైంది. ప్రభుత్వం ఆ భూమిని శ్మశానానికి ఇవ్వడానికి ముందుకు రాగా భూబకాసురులు అడ్డుకుంటున్నారని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు మండిపడుతున్నారు.

44,403 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 40,010 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 44,403 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా యార్డు ఆవరణలో 13,767 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు తెలిపారు. వివిధ రకాల మిరప కాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	8000	16000	334	9000	17000
నెంబరు. 5	10000	13000	నెంబరు. 5	11000	11000
273	8800	11000	273	--	--
341	8000	15500	341	10000	16800
4884	--	--	4884	--	--
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	7500	18500	తేజ	10500	18300
బ్యాడిగి	8000	16000	బ్యాడిగి	9000	14200
దేవనూరు డీలక్స్	9000	13000	దేవనూరు డీలక్స్	11500	10000
తెల్లకాయలు	4500	12000	తెల్లకాయలు	5000	10500


పరీక్ష ఫలితాలు విడుదల చేస్తున్న ఏఎన్‌యూ ఇన్‌చార్జి వీసీ ఆచార్య గంగాధరం

డిగ్రీ 2వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

- ఆగస్టు 8లోగా పునః మూల్యాంకనకు దరఖాస్తు చేసుకోండి
- ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ కే.గంగాధరరావు

పెదకాకాని, జూలై 25 : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఏప్రిల్‌లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల 2వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను గురువారం ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ కే.గంగాధరరావు విడుదల చేశారు. 9792 మంది పరీక్షలకు హాజరు కాగా, 5670 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అదనపు అధికారి రెడ్డి ప్రకాష్‌రావు మాట్లాడుతూ పరీక్షల ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ www.anu.ap.inలో పొందుపరిచినట్లు తెలిపారు. పునఃమూల్యాంకనకు దరఖాస్తు చేసుకునే వారు ఆగస్టు 8వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.1240 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే పర్సనల్ వెరిఫికేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.1260 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారు ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా వర్సిటీ డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రెక్టార్ ప్రొఫెసర్ కే.రత్నషీలా మణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జీ. సింహాచలం డిగ్రీ పరీక్షల కో-ఆర్డినేటర్ ఆచార్య సంధ్య కోలే, సీటీప ప్రొఫెసర్ సత్యనారాయణ, రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ భవిత, డాక్టర్‌మాధవి పాల్గొన్నారు.

29న జంగిల్ క్లియరెన్స్ టెండర్లు ఓపెన్

తుళ్లూరు, జులై 25: రాజధాని అమరావతి ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం జంగిల్ క్లియరెన్స్ పనులకు టెండర్లు ఆహ్వానించగా, వచ్చిన వాటిని ఈ నెల 29న ఓపెన్ చేయనున్నట్లు సీఆర్డీఏ అధికారులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసే ముందు రోజు నుండే రాజధానిలోని ప్రధాన రహదారుల వెంట ముళ్ల పొదలను తొలిగించారు. ఇంకా 26 వేల ఎకరాలలో జంగిల్ క్లియరెన్స్ చేయాల్సి ఉందని సీఆర్డీఏ అధికారులు గుర్తించి ఈ మేరకు 36 కోట్లకు టెండర్‌లను ఆహ్వానించారు. ప్రధాన కంపెనీలు ఈ టెండర్లలో పాల్గొన్నాయి. గురువారం టెండర్లు ఓపెన్‌చేసి పనులు అప్పగించాల్సివుండగా పక్రియలో అవాంతరం కలగటంతో 29న టెండర్ల పరిశీలన జరుగుతుందని సీఆర్డీఏ అధికారులు తెలిపారు.


మాట్లాడుతున్న వీసీ డాక్టర్ ఆర్‌సీ శారద జయలక్ష్మీ

ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయాలి

- ఎన్‌జీ రంగా వ్యవసాయ విద్యాలయం వీసీ డాక్టర్ శారద జయలక్ష్మీ

లాంఫాం (తాడికొండ) జూలై 25: రైతు ఉత్పత్తిదారుల సంస్థలను మరింత బలోపేతం చేయాలని, అందుకు శాస్త్రవేత్తలు కృషి చేయాలని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మీ తెలిపారు. లాంఫాంలోని ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతు ఉత్పత్తిదారులసంస్థ ద్వారా వ్యవసాయాన్ని వాణిజ్యంగా నిర్వహించడం' అనే అంశంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విస్తరణ శాస్త్రవేత్తలు శిక్షణ తీసుకోని రైతులకు ఉపయోగపడే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అటారి జోన్‌టెన్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రాలన్నీ రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా నాణ్యమైన ఉత్పత్తి సాధించాలన్నారు. ఆ ఉప్పత్తిని ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య రంగంలో విస్తరించే విధంగా కృషి చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలపై కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాల్లోని విస్తరణ శాస్త్రవేత్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సెంథిల్ వినాయగమ్, జీ. శరత్, రత్న మహిపాల్‌రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం. ఆదినారాయణ, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పశ్చిమ డెల్టాకాల్వకు 1416 క్యూసెక్కులు

దుగ్గిరాల, జూలై 25: విజయవాడ ప్రకాశంబ్యారేజి నుంచి పశ్చిమడెల్టా కాల్వకు 1416 క్యూసెక్కుల సాగునీటిని గురువారం విడుదల చేసినట్లు నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద 11 8అడుగుల నీటిమట్టం ఉం కాగా దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి రేపల్లెకాల్వకు 418 క్యూసెక్కులు, తూర్పుకాల్వకు 365 క్యూసెక్కులు, పశ్చిమకాల్వకు 30క్యూసెక్కులు, నిజాంపట్నంకాల్వకు 260 క్యూసెక్కులు, కొమ్మమూరుకాల్వకు 356 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.


దశావతారం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

దశావతారుని సన్నిధిలో ఎమ్మెల్యే శిరీష

పెదకాకాని, జూలై 25 : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట గల దశావతార వెంకన్న స్వామి క్షేత్రాన్ని శ్రీకాకుళం జిల్లా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారం దర్శించారు. ఆమెకు ఆలయ మర్యాదలతో అర్చకులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రదక్షిణల అనంతరం మహాలక్ష్మి అమ్మవారిని, వెంకటేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగమనేని పూర్ణ భాస్కర రావు దంపతులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.80
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	116, 124,135
చికెన్ విత్ స్కిన్	218.00
చికెన్ స్కిన్ లెస్	228.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి సహకరించండి

● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కోరిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, జూలై 25: సత్తెనపల్లి ఏరియా వైద్యశాల అభివృద్ధికి హకరించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను సచివాలయంలో కలసి కోరారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఏరియా వైద్యశాలను వంద పడకల ఆస్పత్రిగా తీర్మానం చేశారని, నేడు వంద పడకల ఆస్పత్రిగా ఆచరణలో అమలు చేయాలని కోరారు. సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల పరిధి ఎంతో విస్తృత మైందని, సౌకర్యాలు లేమి వైద్యశాలను పీడిస్తుందని కన్నా తెలియజేశారు. వైద్యశాలలో ఉండాల్సిన అన్ని సౌకర్యాలు లేక నియోజకవర్గ ప్రజలు అత్యవసర వైద్యం కోసం గుంటూరు, నరసరావు పేటల్లోని ప్రైవేట్ వైద్యశాలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. ఏరియా ఆస్పత్రిలో ఆక్సిజన్‌ప్లాంట్ నిరుపయోగంగా ఉందన్నారు. పోస్టుమార్టం గదికి ఏసీ సౌకర్యం కల్పించాలని కోరారు. కంటి ఆపరేషన్‌లకు థియేటర్ లేక, డాక్టర్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏరియా వైద్యశాలలో మోకాళ్ళ నొప్పికి అవసరమైన చికిత్స పరికరాలను వినియోగంలోకి తేవాలని, అత్యవసర చికిత్సల వినియోగానికి బ్లడ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆస్పత్రిలో రేడియాలజిస్టు పోస్టును వెంటనే భర్తీచేయాలని కోరారు. ఆస్పత్రిలో ఓపీ, ఎక్స్‌రే, రక్తపరీక్షల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరించి ఆస్పత్రిని అభివృద్ధి చేస్తే నియోజక వర్గ ప్రజలు ఆరోగ్య సమస్యల పై బయటకు వెళ్ళే అవకాశం ఉండదని ఆయన మంత్రికి వివరించారు. ఆస్పత్రి అభివృద్ధికి కృషిచేస్తానని మంత్రి సత్యకుమార్ కన్నాకు హామీ ఇచ్చారు.

వేధింపులకు పాల్పడితే రౌడీషీట్

సత్తెనపల్లి, జూలై 25: మహిళలు, బాలికలపై అత్యాచారం, లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులపై రౌడీషీటు ఓపెన్ చేస్తామని, అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని డీఎస్పీ గురునాథబాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని కళాశాలల విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. మహిళా కానిస్టేబుళ్ళతో కళాశాలలు, బస్టాప్‌లలో నిఘా ఉంచి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారి భరతం పడతామన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పోలీసు శాఖ దానికి ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. రౌడీ షీటర్ల పై నిత్యం నిఘా ఉంటుందన్నారు. రహదారి భద్రతకు ప్రాధాన్యమిస్తామన్నారు. సత్తెనపల్లి సబ్ డివిజన్‌లో శాంతిభద్రత పరిరక్షణే పోలీసు శాఖ లక్ష్యమన్నారు. పోలీసు శాఖకు ప్రజలంతా సహకరించాలని డీఎస్పీ కోరారు.

ఫోటోగ్రాఫర్‌పై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

సత్తెనపల్లి రూరల్, జూలై 25 : ఫోటోగ్రాఫర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయ పరిచిన సంఘటన మండలంలోని నందిగామ వెళ్ళే దారిలో బుధవారం రాత్రి జరిగింది. గురువారం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామకు చెందిన ఫోటోగ్రాఫర్ మట్టుపల్లి మోజెస్ తన స్నేహితులతో కలసి తన ద్విచక్ర వాహనంపై బుధవారం రాత్రి సత్తెనపల్లి నుంచి నందిగామ వెళ్తున్నాడు. ఆ సమయంలో మూడు ద్విచక్ర వాహనాల పై వచ్చిన ఆరుగురు వీరి వాహనాన్ని అడ్డగించి, మోజెస్‌పై దాడిచేశారు. ఐతే తన పై దాడి చేసినవారు ఎవరో తనకు తెలియదని, ఎందుకు దాడి చేశారో కూడా తెలియదని మోజెస్ రూరల్ పోలీసులకు తెలిపారు. క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదుమేరకు విచారణ జరుపుతున్నట్టు రూరల్ పోలీసులు తెలిపారు.

పశువులకు లింపిస్కిన్ వ్యాధి నిరోధక టీకాలు

సత్తెనపల్లి రూరల్, జూలై 25 : పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కొమెరపూడి, ధూళిపాళ్ళ, పెద మక్కెన గ్రామాల్లోని పశు వైద్యశాలలో సత్తెనపల్లి పశు సహాయ సంచాలకులు ఎం.శ్రీనివాసరావు సమక్షంలో గురువారం ఎద్దులకు, ఆవులకు లంపిస్కిన్ వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈ టీకాతో పశువుల్లో లంపిస్కిన్ వ్యాధిని అరికట్ట వచ్చని ఆయన చెప్పారు. పశు పోషకులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయా మండలాల పశు వైద్యాధికారులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యంపై శ్రద్ధ పెట్టండి

దాచేపల్లి, జూలై 25: గ్రామాలలో పారిశుధ్యం ప్రత్యేక దృష్టి సారించాలని దాచేపల్లి ఎంపీడీవో వెంకటరమణ కోరారు. గురువారం దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీ జోష్‌రాజ్‌తో కలసి ఆయన గ్రామ సచివాలయ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మంచినీటి ట్యాంక్‌లను శుభ్రపరచాలని, మురుగు కాల్వల్లో వున్న తాగునీటి పైపులకు లీకేజీలు లేకుండా చూడాలని కోరారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు సంక్రమిస్తున్న ఈ తరుణంలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు.

పేదలకు నివాస స్థలాలు మంజూరు చేయాలి

పిడుగురాళ్ల, జూలై 25: పిడుగురాళ్ల పట్టణంలోని పేదలకు నివాస స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ గురువారం మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్‌పాల్ మున్సిపల్ కమిషనర్ గిరికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సొంత ఇల్లులేక సరైన వసతులు లేని అద్దె ఇళ్లల్లో నివాసం వుండలేని అనేక మంది ఎన్నో సంవత్సరాలుగా వుంటున్నారని ఎస్టీ కాలనీ, గాంధీనగర్, మరికొన్ని ప్రాంతాలలో పేదలకు నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో జూలూరి రమేష్, గోదా బాల, జొన్నలగడ్డ వెంకటరావు, ఎం.పద్మావతి, లక్ష్మమ్మ, గంజనబోయిన సాలమ్మ, గడ్డం చిన జ్ఞానయ్య, చిట్టిమాల శ్రీదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగపర్చుకోండి

మాచవరం, జూలై 25: మండలంలో వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను సద్వినియోగపరచుకోవాలని ఎంపీడీవో సురేష్ మండల ప్రజలకు సూచించారు. మాచవరం సచివాలయంలో నూతన ఆధార్ కార్డుల నమోదు, ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులు తదితర సేవల నిమిత్తం ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో పూర్తిచేయడం జరిగిందని, మిగిలిన గ్రామాలలో కూడా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించనున్నట్లు సురేష్ తెలిపారు. కార్యక్రమంలో మాచవరం పంచాయతీ కార్యదర్శి పీ.శ్రీనివాసరావు, చెన్నాయపాలెం డీపీ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



దూబచెరువులో గంబూషియా చేపలను విడుదల చేస్తున్న మున్సిపల్ కమిషనర్

గంబూషియా చేపల విడుదల

మాచర్లటౌన్, జూలై 25: పట్టణానికి తాగునీటిని అందించే మున్సిపల్ క్వారీలో గురువారం పురపాలక సంఘ అధికారులు గంబూషియా చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ హఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ దోమల లార్వాను నశింపజేయడంతో పాటు దోమల వృద్ధిని నియంత్రించేందుకు గంబూషియా చేపలను విడుదల చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి లక్ష్మయ్య, సూపర్‌వైజర్ నాగేశ్వర రావు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

గురజాలటౌన్: పట్టణంలోని చెరువులు, బావులలో గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు గంబూషియా చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాటి నాగమ్మ మంచినీటి దూబచెరువుతో పాటు పట్టణంలోని పలు బావుల్లో గంబూషియా చేపలను విడుదల చేశామని తెలిపారు. ఈ చేపలు దోమల లార్వాలను తినేసి దోమల వ్యాప్తిని నియంత్రిస్తాయని తెలిపారు. ప్రజలు ప్రతి ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్షకుడు అంకమ్మరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, ఏఈ షేక్ మొహ్మద్ ఖాసీం, జూనియర్ అసిస్టెంట్ బీమరాజు తదితరులు పాల్గొన్నారు.

లోడింగ్ నిబంధనల అమలు తప్పనిసరి



వైకుంఠపురం రీచ్‌లో తనిఖీ సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీవో మురళీకృష్ణ

● విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
● సత్తెనపల్లి ఆర్డీవో వీ. మురళీకృష్ణ
● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన .. ఇసుక రీచ్ పరిశీలన

అమరావతి, జూలై 25: ఇసుక బుకింగ్, లోడింగ్ విధానంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, కాదని ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని సత్తెనపల్లి ఆర్డీవో వీ.మురళీకృష్ణ హెచ్చరించారు. మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో ఇసుక రీచ్ సమీపంలోని స్టాక్ పాయింట్ వద్ద జరుగుతున్న ఇసుక బుకింగ్, లోడింగ్ విధానాన్ని గురువారం ఆయన పరిశీలించారు. 'వైకుంఠపురం రీచ్‌లో బ్రోకర్లదే హవా' అని ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి ఆర్డీవో స్పందించి రీచ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఇసుక బుకింగ్ విధానంలో బ్రోకర్ల అంశం, వాహనాలు క్యూ పాటించని విధానాన్ని స్థానిక డ్రైవర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఇసుక బుకింగ్ చేసుకునే వ్యక్తి తన ఆధార్ పత్రం ద్వారా ఒకసారే బుకింగ్ చేసుకోవాలని, వేరే వారి ఆధార్ పత్రాలతో అధికంగా బుకింగ్ చేసుకుంటే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం రీచ్‌లో అలసత్వం వహించిన వీఆర్‌ఏను వారం రోజుల పాటు ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహించాలని ఆదేశించారు. రోజుమార్చి రోజు వేరే సిబ్బంది డ్యూటీలో ఉండే విధంగా ప్లాన్ సిద్ధం చేసి వారిని బుకింగ్ కేంద్రంలో ఉంచాలన్నారు. జిల్లా అధికారులకు ఫోన్ చేసి స్టాక్ పాయింట్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ఇద్దరు పోలీసులు ఉండేలా చూడాలని కోరారు. వారు సీరియల్ ప్రకారం క్యూలో వచ్చిన వాహనాలకు మాత్రమే ఇసుక బుకింగ్, లోడింగ్ చేయించాలని ఆదేశించారు. ఇసుక లోడింగ్‌కు సంబంధించి ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేసి ప్రభుత్వ విధివిధానాలను ఖచ్చితంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సీత, సర్పంచ్ మేకల విఠల్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పత్రిలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీ

మాచర్లటౌన్, జూలై 25: పట్టణంలోని శోభిత మొలల ఆస్పత్రిని గురువారం డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు డీ. సునీత, కే.విజయభాస్కర్‌లు తనిఖీ చేశారు. మీకోసం ఆన్‌లైన్ పోర్టల్‌లో అల్లోపతి మందులు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీ జరిపారు. అక్కడి అయింట్‌మెంట్లను, మాత్రలను గుర్తించిన అధికారులు మాట్లాడుతూ అనువంశికంగా పైల్స్‌కు మందులు ఇస్తున్నారని తెలిపారు. ఫిర్యాదుదారునికి సమాచారం అందించినప్పటికీ సదరు వ్యక్తి రాలేదన్నారు. తనిఖీ వివరాలను మీకోసం పోర్టల్‌లో అప్‌డేట్ చేయడంతోపాటు కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

మాచర్ల రూరల్, జూలై 25: జాతీయ విద్యావిధానం వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని కొప్పునూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 28 వరకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని హెచ్ఎం ఐవీ నాగమణి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ ప్రసాదరావు, పౌలురాజు, అప్పారావు, మధుబాబు, పెదయూసఫ్, రామ్మోహన్, నారాయణ పాల్గొన్నారు.

తహసీల్దార్ చంద్రశేఖర్‌కు సన్మానం

వెల్దుర్తి, జూలై 25: మండల కేంద్రమైన వెల్దుర్తి రెవెన్యూ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ చంద్రశేఖర్‌ను కార్యాలయసిబ్బంది, ఇతర శాఖల అధికారులు దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ చంద్రశేఖర్ బదిలీపై నెల్లూరు వెళ్లనుండడంతో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో నరసింహం, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వం అందజేస్తున్న జనసేన నేతలు

జనసేన సభ్యత్వ నమోదు

దుర్గి, జూలై 25: స్థానిక బుడగ జంగాల కాలనీలో జనసేన పార్టీ నేతలు గురువారం జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, యువకులు అధిక సంఖ్యలో సభ్యత్వం స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన దుర్గి గ్రామ అధ్యక్షుడు రుద్రాల రవి, సూరె సుబ్రహ్మణ్యం, కోరే నాగరాజు, సుధీర్, బుడగ జంగాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కప్పెర చిన నాగేశ్వరరావు, రేవల్లి అల్లూరయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మాచవరం: మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని క్రియాశీలక సభ్యత్వాన్ని పొందాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు బాలాజీ నాయక్, హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సంగం డెయిరీ బోనస్ పంపిణీ

పిడుగురాళ్ల, జూలై 25: గురజాల సంగం డెయిరీ పరిధిలో పలు గ్రామాల పాల ఉత్పత్తిదారులకు గురువారం బోనస్ పంపిణీచేశారు. తుమ్మలచెరువులో సంగం డెయిరీ డైరెక్టర్ పులుకూరి శ్రీనివాసరావు, మేనేజర్ ఉప్పలపాటి రంగారావు, రూట్ సూపర్‌వైజర్ షేక్ అబ్దుల్ రషీద్‌లు రూ.1,47,390, కరాలపాడులో రూ.1,39,941, పెదగార్లపాడులో రూ.1,44,653 పాల ఉత్పత్తిదారులకు అందజేశారు. డీఆర్ఎఫ్ స్కీమ్, పశువులకు ఇన్సూరెన్స్, సబ్సిడీపై దాణా, పశు గ్రాసం విత్తనాలను సరఫరా చేయనున్నట్లు మేనేజర్ రంగారావు తెలిపారు.

డివైడర్‌లపై చెట్లు తొలగింపు

పిడుగురాళ్ల, జూలై 25: పట్టణంలోని ప్రధాన రహదారి డివైడర్‌పై వున్న కోనోకార్పస్ మొక్కలను గురువారం మున్సిపల్ అధికారులు తొలగించారు. కోనోకార్పస్ మొక్కలతో శ్వాసకోశసంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం వుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై కోనోకార్పస్ మొక్కలను మున్సిపల్ అధికారులు తొలగించారు. వాటి స్థానంలో త్వరలో పర్యావరణానికి, ప్రజలకు హానిచేయని మొక్కలను నాటనున్నట్లు కమిషనర్ గిరికుమార్ తెలిపారు.

ద్విచక్రవాహనం అపహరణ

రెంటచింతల, జూలై 25 : మండల కేంద్రమైన రెంటచింతలలోని సెయింట్ జోసఫ్ హైస్కూల్ వద్ద పార్కింగ్ చేసిన టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనం గురువారం అపహరణకు గురైంది. దీంతో బాధితుడు కోటయ్య గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో తన వాహనాన్ని అపహరించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



విత్తన బంతులతో అధికారులు, సిబ్బంది

అడవుల అభివృద్ధికి కృషి చేయాలి

● పర్యావరణ వేత్త కొమెర జాజి

కారంపూడి, జూలై 25 : అడవుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పర్యావరణ వేత్త కొమెర జాజి కోరారు. గురువారం కారంపూడి అడవి పరిధిలో కోటి విత్తనాలు చల్లే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాజి మాట్లాడుతూ విత్తన బంతుల ద్వారా అడవుల వృద్ధి తేలికవుతుందన్నారు. తొలకరి జల్లులు, వర్షాకాలంలో విత్తన బంతులు చల్లడాన్ని ప్రతి ఒక్కరూ ఆనవాయితీగా పెట్టుకోవాలన్నారు. అనంతరం జిల్లా డ్వామా పీడీ జోసఫ్, ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యాన అధికారులు, సిబ్బంది కారంపూడి అడవులు విత్తనబంతులు చల్లారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రమైన నీటిని తాగాలి

కారంపూడి, జూలై 25: వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యాయని, ప్రజలు పరిశుభ్రమైన నీటిని తాగాలని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని నీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయించారు. అనంతరం డయేరియా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను ప్రజలకు వివరించారు.

మద్యం పట్టివేత

మాచర్లరూరల్, జూలై 25: మండలంలోని తాళ్లపల్లిలో గురువారం సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. గ్రామంలోని శివాలయం వద్ద కొండ లింగయ్య అనే వ్యక్తి వద్ద అక్రమంగా మద్యం ఉన్నట్లు గుర్తించారు. అతడి వద్ద నుంచి 12 బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకొని నిందితుని అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ కిషోర్ తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

మాచర్ల రూరల్, జూలై 25: పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు పరిశీలించారు. ప్రధానంగా సుద్ధగుంతలకాలనీ, బురుజు సెంటర్, లింగాపురం కాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. సైడు కాలువల వద్ద పిచ్చి మొక్కల తొలగింపు, మురుగు, పూడిక తీత పనులను పరిశీలించారు. అలాగే తాగు నీరు, వీధిలైట్లు వంటి వసతులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వార్డు ప్రజల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని కమిషనర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ రజనీకుమారికి సన్మానం

దుర్గి, జూలై 25: బదిలీపై ప్రకాశం జిల్లా వెళ్తున్న దుర్గి తహసీల్దార్ రజనీకుమారిని గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆమె తహసీల్దార్‌గా ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల రక్షణకు పటిష్ట చర్యలు

పిడుగురాళ్ల, జూలై 25: సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ పీహెచ్ ప్రమీల గురువారం పిడుగురాళ్ల బాలసదన్‌లో రికార్డులు పరిశీలించారు. బాలికల హాజరు నమోదైన వారి వివరాలు, వారికి అందుతున్న విద్య, వైద్యం, వసతి సౌకర్యాల గురించి బాలసదన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట సిడబ్ల్యుసి సభ్యులు రాజకుమారి, దుర్గాభవాని, కల్యాణి, డీసీపీవో శౌరిరాజు, ఎన్‌జీసీ అధికారి కృష్ణారెడ్డి, ప్రశాంతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్నకుమారి తదితరులు ఉన్నారు.

చేనేత వస్త్రాలు ధరించండి

క్రోసూరు, జూలై 25 : ప్రజలందరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వ రంగ సంస్థ ఆప్కో వాణిజ్య అధికారి శివ ప్రసాదు గురువారం కోరారు. ఆప్కో వస్త్రాలను వినియోగదారులకు చేరువ చేసేందుకు అమ్మకాలపై 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. సత్తెనపల్లి పాత తాలూకా పరిధిలో సత్తెనపల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా ఉన్న వావిలాల మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అన్ని వసతులతో, అన్ని రకాల ఉత్పత్తులతో 30 నుంచి 50 శాతం డిస్కౌంట్‌తో తమ షోరూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అంతేగాక ఆప్కో ఆన్‌లైన్ వెబ్‌సైట్‌తో పాటు అమేజాన్, ఫ్లిప్ కార్టు, మిత్ర వంటి ఆన్‌లైన్‌ల స్టోర్‌ల నుంచి కూడా ఈ వస్త్రాలు కొనుగోలు చేయవచ్చన్నారు. ఆయన వెంట ఆప్కో చేనేత వస్త్రాల మేనేజర్ జీవీజీ సంతోష్ కుమార్ ఉన్నారు.

పత్తి పొలాల పరిశీలన



పత్తి మొక్కలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీ తదితరులు

సత్తెనపల్లి, జూలై 25: పట్టణ పరిధిలోని పత్తి పొలాలను పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ, సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్ రవికుమార్, ఇతర అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీ మాట్లాడుతూ జిల్లాలో పత్తి సాగు సాధారణ విస్తీర్ణం 1,07,156 హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 26,223 హెక్టార్లలో ప్రారంభించినట్లు తెలిపారు. మిగిలిన సాగును రైతులు ఆగస్టు రెండవ వారం వరకు విత్తుకొనుటకు వాతావరణం ఆశాజనకంగా ఉందన్నారు. ప్రస్తుతం పత్తి పైరులో పచ్చదోమ, తామర పురుగు ఉందని, దీని నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు. ప్రత్తి పంట చుట్టూ జొన్న లేదా మొక్క జొన్న కంచ పంటగా నాటు కోవాలని రైతులకు తెలిపారు. దీని వల్ల రసం పీల్చే పురుగులు పత్తి పంటను ఆశించకుండా నివారించ వచ్చన్నారు. ఆముదం మొక్కలు పొలంలో ఎకరాకు పది నాటినట్లయితే పొగాకు, లద్దె పురుగును నియంత్రించు కోవచ్చన్నారు. కంది పంటను పత్తి పంటలో నాటినట్లయితే మిత్ర పురుగుల సంతతి పెంచుకోవచ్చన్నారు. దీనివలన అదనపు ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.



విజయవాడలోని జీఆర్‌టీ హోటల్లో రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యుల గౌరవార్థం పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గురువారం ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హాజరైన నారా లోకేశ్‌కు, మంత్రులు, శాసన సభ్యులకు ఆయన జ్ఞాపికలను అందించారు.
- పెదకూరపాడు



చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు

నేతల చిత్రపటాలకు క్షీరాభిషేకం

● రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు కేటాయింపుపై హర్షం

క్రోసూరు, జూలై 25 : స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు టీడీపీ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థత వలనే అమరావతి రాజధాని అభివృద్ధికి కేంద్రం బడ్జెట్‌లో రూ.15వేల కోట్లు కేటాయిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిర్మించే విధంగా కృషి చేశారన్నారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు, విశాఖపట్నం రైల్వే జోన్ అభివృద్ధికి కేంద్రం హామీ మొదలైనవి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే సాధించిన విజయాలు అన్నారు. కార్యక్రమంలో రామాంజమ్మ, దుద్దుల యోహాన్, కాంద్రు సాంబయ్య పలువురు పాల్గొన్నారు.

అమరావతి : కేంద్ర బడ్జెట్‌లో రాజధాని అమరావతికి రూ.15వేల కోట్ల నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ మండల తెలుగు మహిళా నేతలు గురువారం స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. చంద్రబాబు కృషివలనే రాష్ట్రానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందని వారు తెలిపారు. కార్యక్రమంలో మహిళా నేతలు నాగలక్ష్మి, శివకుమారి, దేవమణి, సరస్వతీ, బాలరాణి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్ష

మాచవరం, జూలై 25: మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో గురువారం పారిశుధ్య కార్యక్రమాలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. చెన్నాయపాలెం గ్రామానికి చెందిన కొందరు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా లేవంటూ కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో సురేష్, ఈవోఆర్డీ వెంగళరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సురేష్‌లు హుటాహుటిన చెన్నాయపాలెం గ్రామానికి చేరుకొని పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య చర్యలపై అన్నిశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, మురుగునీరు నిల్వలను తొలగించాలని, వీధుల వెంట చెత్తా చెదారం లేకుండా చూడాలని, పరిశుద్ధ తాగునీరు సరఫరా చేయాలని అధికారులను ఎంపీడీవో ఆదేశించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ బొగ్గవరపు అంజయ్య, వట్టె రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేఖ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివప్రసాద్, ఎఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.

కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

నకరికల్లు, జూలై 25 : కయ్యానికి కవ్వింపు చర్యలకు పాల్పడినా, రెచ్చగొట్టే విధంగా వ్యవహరించినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కే నాగేంద్రరరావు అన్నారు. గురువారం ఆయన నకరికల్లు, చేజర్ల గ్రామాల్లో ప్రజలతో సమావేశాలు నిర్వహించారు. కోడి పందాలు నిర్వహించినా, పేకాట ఆడినా, నాటు సారా కాచినా, అమ్మినా చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ శాంతి యుత వాతావరణానికి సహకరించాలని కోరారు. సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు చేపడతామన్నారు. నేర చరిత్ర కలిగిన వారి పై రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో పారిశుధ్య చర్యలు

అచ్చంపేట, జూలై 25: మండల కేంద్రమైన అచ్చంపేటలోని జిల్లా పరిషత్ స్థలంలో టీడీపీ నేతలు గురువారం పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు జేసీబీతో రాళ్ళను తొలగిస్తూ పూర్తి స్థాయిలో పారిశుధ్య చర్యలు చేపడుతున్నారు. ఎంతో కాలంగా అపరిశుభ్రంగా ఉన్న ట్రావెలర్స్ బంగ్లా స్థలం దీంతో పరిశుభ్రంగా మారనుంది. ఆ ప్రాంతంలోని గుంతలు, మెరకలు చదువను చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పాటిబండ్ల బాపిరాజు, మండల నాయకులు ఎనిగండ్ల కోటయ్య, మచ్చా నవీన్, షేక్ జానీ, ఆదాం, షఫీ, సుభానీ, చంటి తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

ముప్పాళ్ళ, జూలై 25: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించండి.. ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడుకోండి సత్తెనపల్లి ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. ముప్పాళ్ళలో హెల్మెట్ ధరించటం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అతి వేగం ప్రమాదకరమని, హెల్మెట్‌లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడప రాదన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించక పోతే రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందినవారే వాహనాలు నడపాలని సూచించారు. సమావేశంలో ఏఎస్ఐ నవరాజ్ పారా లీగల్ వాలంటీర్లు షేక్ సుభానీ, ఖాజావలి, షేక్ ముబారక్, కోర్టు కానిస్టేబుల్ జలీల్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

రెంటచింతల,జూలై 25 : మండల కేంద్రమైన రెంటచింతలలోని బీసీ బాలుర, బాలికల హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులుకు గురువారం పీహెచ్‌సీ డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల సిక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఇటీవల కాలంలో జ్వర లక్షణాలతో నమోదైన వారి వివరాలు, నిర్ధారణ పరీక్షలు వాటి నివేదికలను పరిశీలించారు. జ్వర లక్షణాలున్న విద్యార్థులకు పరీక్షలు చేయించారు. సమారు 67 మంది బాల బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వార్డెన్ సుశీల తెలిపారు. అనంతరం విద్యార్థులకు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ఆయిల్ ఫాం సాగు ఎంతో లాభదాయకం

● జిల్లా ఉద్యాన అధికారి రమణారెడ్డి

బెల్లంకొండ, జూలై 25 : ఆయిల్ ఫాం సాగు రైతులకు ఎంతో లాభదాయకమని జిల్లా ఉద్యానవన అధికారి సీహెచ్‌వీ రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం బెల్లంకొండ మండలంలోని మన్నె సుల్తాన్‌పాలెం గ్రామంలో ఆయిల్ ఫాం మెగా ప్లాంటేషన్, ఉద్యానవన శాఖ, వాల్యూ ఆయిల్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ కంపెనీ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. బెల్లంకొండ మండలం మన్నె సుల్తాన్‌పాలెం గ్రామంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా 54 ఎకరాల్లో ప్లాంటేషన్ వేశామని తెలిపారు. గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహనరావు మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలో దాదాపుగా 155 ఎకరాల్లో రైతుల్లో ఆయిల్ ఫాం సాగుకు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పిడుగురాళ్ళ ఉద్యానవన అధికారి వై మోహన్, ఉద్యాన అసిస్టెంట్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాగులేటి పైభాగాన చెక్‌డ్యాం నిర్మించాలి

కారంపూడి, జూలై 25: నాగులేటి పైభాగాన చెక్‌డ్యాం నిర్మించాలని చెక్‌డ్యాం సాధన కమిటి కన్వీనర్ నాగేశ్వరరావు కోరారు. గురువారం చెక్‌డ్యాం నిర్మించాల్సిన ప్రదేశంలో ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల సరిహద్దులో ఉన్న నాగులేటి ప్రాంతంలో నీటి నిల్వలకు చెక్‌డ్యాంను నిర్మించాల్సిన అవసరముందన్నారు. చెక్‌డ్యాం నిర్మాణంతో పాఠశాలలోని బోర్లలో భూగర్భ జలాలు ఇనుమడించి వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నివారించవచ్చని నాగేశ్వరరావు తెలిపారు.



శావల్యాపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

సిమెంట్ రోడ్లు, డ్రైయిన్లకు ప్రాధాన్యం

● డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

శావల్యాపురం, జూలై 25: ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రానున్న రోజుల్లో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని డ్వామా పీడీ గంగవరపు జోసఫ్‌కుమార్ అన్నారు. శావల్యాపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజాప్రతినిధుల నుంచి ప్రతిపాదనలు తీసుకొని సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి మండలానికి 25 చొప్పున మినీగోకులాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్ళు పెంచుకునే రైతులు గోకులాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆవులు, గేదెలు కోసం ఏర్పాటుచేసే గోకులాలకు 90శాతం, మేకలు, గొర్రెలు, కోళ్లకోసం ఏర్పాటు చేసుకొనే గోకులాలకు 70శాతం రాయితీలు అందించడం జరుగుతుందన్నారు. సన్న, చిన్నకారు రైతులకు పశుగ్రాసం పెంపకానికి ఎకరాకు రూ.99వేలను అందించడం జరుగుతుందన్నారు. సన్న, చిన్నకారు రైతులకు హార్టికల్చర్ ద్వారా చామంతి, మల్లె, గులాబి వంటి పూలతోటలకు, సపోట, నిమ్మ, బత్తాయి, మామిడి వంటి పండ్ల తోటలకు ఎకరాకు సుమారు రూ.35వేల వరకు మూడేళ్ళపాటు రాయితీలను ఇవ్వడం జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 1500 ఎకరాల్లో ఉద్యానవన పంటలను సాగుచేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా కేటాయించగా ఇప్పటికి 1200 ఎకరాలు గుర్తించడం జరిగిందన్నారు. సాగర్ జలాలు విడుదలయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఉద్యానవన పంటల వైపు మొగ్గుచూపడం లేదన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా ఇప్పటికి 55లక్షల పనిదినాలు పూర్తయ్యాయని తెలిపారు. మే 20వ తేదీవరకు చేసిన పనులకుగాను కూలీలకు వేతనాలను జమచేయడం జరిగిందని, మరో రూ.40కోట్లు ప్రభుత్వం జమచేయాల్సి ఉందన్నారు. త్వరలో కూలీల వేతనాలను ప్రభుత్వం జమచేస్తుందన్నారు. ఆయనతో జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, ఎంపీడీవో కవితాచౌదరి పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీవైఈవో కే వేణుగోపాలరావు తదితరులు

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

● ఉప విద్యాశాఖ అధికారి వేణుగోపాలరావు

నరసరావుపేట టౌన్, జూలై 25: విద్యాసామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపవిద్యాశాఖ అధికారి కే వేణుగోపాలరావు అన్నారు. గురువారం నరసరావుపేట మండలంలోని కేఎం అగ్రహారం ఎంపీయూపీ స్కూల్‌ను సందర్శించారు. వివిధ తరగతులను పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలను, పఠనా నైపుణ్యాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి రుచిచూశారు. పాఠశాల ఆవరణ, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి శిక్షా సప్తాహ్, మధ్యాహ్న భోజనం తదితర అంశాలలో శ్రద్ధ పెట్టాలన్నారు. పాఠశాలలోని అన్ని అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల క్రమశిక్షణపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వై వెంకటేశ్వర్లు, కే కోటేశ్వరరావు, శ్రీలక్ష్మి, వైఎస్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

నరసరావుపేట లీగల్, జూలై 25: చెల్లని చెక్కు కేసులో నేరం రుజువు అవ్వడంతో నిందితురాలు పట్టణంలోని అరండల్‌పేటకు చెందిన కుంకపు లక్ష్మీసామ్రాజ్యానికి ఆరు నెలల జైలు శిక్ష రూ.ఎనిమిది లక్షలు ఫిర్యాదుకు చెల్లించేలా స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి టి.ప్రవల్లిక గురువారం తీర్పు చెప్పారు. పట్టణంలోని బాలయ్యనగర్‌కు చెందిన కత్తెర సదాశివరావు వద్ద నిందితురాలు అరండల్‌పేటకు చెందిన కుంకపు లక్ష్మీసామ్రాజ్యం 2021 జూన్ 7న రూ.9 లక్షలు అప్పుగా తీసుకుంది. చెల్లింపులో భాగంగా అదే ఏడాది జూన్ 29న రూ.ఎనిమిది లక్షలకు చెక్కు ఇచ్చింది. సదరు చెక్కును ఫిర్యాది సదాశివరావు తన బ్యాంక్ ఖాతాలో వసూలుకు వేసుకున్నాడు, అది చెల్లలేదు. ఈ మేరకు ఆయన కోర్టులో కేసు దాఖలు చేశాడు. విచారణలో నేరం రుజువవ్వడంతో కోర్టు పైవిధంగా తీర్పు ఇచ్చింది.

కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి

● కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు

నరసరావుపేట టౌన్, జూలై 25: కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ స్వయం ప్రతిపత్తి హోదా ఇచ్చిందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యాపకుల సమావేశంలో గురువారం తెలిపారు. 2024-25 నుంచి 2033-34 వరకు పది సంవత్సరాల పాటు స్వయం ప్రతిపత్తి హోదా ఇచ్చిందన్నారు. నాణ్యమైన విద్యా ప్రమాణాలతో బోధించడం, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో అత్యధిక సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం, క్రీడలలో ప్రతిభావంతులుగా రాణించడం వల్ల కళాశాలకు అత్యున్నత గుర్తింపు లభించిందన్నారు. అటానమస్ హోదావల్ల స్వయంగా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన విధంగా నైపుణ్య శిక్షణలు, కోర్సులు నిర్వహించటం, సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించుకునే అవకాశం కలిగిందన్నారు. స్వయం ప్రతిపత్తి హోదా వల్ల స్వయంగా పరీక్షలు నిర్వహించుకోవటంతో పాటు సిలబస్ మార్పులు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆదే విధంగా మెరుగైన, అత్యధిక జీతాలతో కూడిన ఎంఎన్‌సీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల అభివృద్ధే ధ్యేయం

● సంగం డెయిరీ మేనేజర్ నాగప్రభు

కొచ్చెర్ల (ఈపూరు) జూలై 25: పాల ఉత్పత్తిదారుల అభివృద్ధే సంగం డెయిరీ ధ్యేయమని వినుకొండ పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ నాగప్రభు అన్నారు. మండలంలోని కొచ్చెర్ల గ్రామంలో సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. 70మంది పాల ఉత్పత్తిదారులకు రూ.5లక్షలు బోనస్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు ఉచితంగా గడ్డి విత్తనాలు, బీమా అందజేయడం జరుగుతుందన్నా. డైరెక్టర్ గడిపూడి వీరాంజినేయులు, పాలకేంద్రం సెక్రటరీ నెల్లూరి శాంతారావు, సూపర్‌వైజర్ రామకృష్ణ, మచ్చా వెంకటేశ్వర్లు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

నీటి సరఫరాపై నిర్లక్ష్యం

● మోటారు పనిచేయక సరఫరా నిలిపివేత
● మునిసిపాల్టీలో అదనపు మోటారు లేదట

నరసరావుపేట, జూలై 25: నరసరావుపేట మునిసిపాల్టీలో నీటి సరఫరాపై నిర్లక్ష్యం తాండవిస్తోంది. పురపౌరులు తాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. నీటి సరఫరాపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. మోటారు పనిచేయకపోవడంతో పట్టణంలోని కొంత ప్రాంతానికి తాగునీటి సరఫరాను గురువారం నిలిపివేశారు. అదనపు మోటారు మునిసిపాల్టీలో లేకనే నీటి సరఫరా నిలిపివేయాల్సి వచ్చింది. మునిసిపాల్టీ నిధులు రూ.కోట్లలో పక్కదారి పటినట్టు తెలుస్తోంది. కనీసం లక్ష రూపాయలు ఖరీదు చేసే మోటారును కొనుగోలు చేసి స్పేర్ ఉంచకుండా తాగునీటికి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి అన్ని ఓవర్ హెడ్ ట్యాంక్‌లకు నీటిని మోటార్లతోనే నింపుతున్నారు. నరసరావుపేట తాగునీటి పథకానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇది గ్రావిటీతో ఓవర్ హెడ్ ట్యాంక్‌లకు నీటిని నింపేలా డిజైన్ చేశారు. దీనికి అధికారులు తూట్లు పొడిచారు. గ్రావిటీకి బదులుగా మోటార్లను వినియోగిస్తున్నారు. ఒకవేళ మోటారు పనిచేయకపోయినా ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీటిని నింపే వెసులుబాటు కూడా ఉంది. దీనిని అధికారులు వినియోగించకుండా ప్రజలను తాగునీటికి ఇబ్బందులకు గురిచేస్తుండటం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. నవోదయనగర్ ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీటిని ఎక్కించే మోటారు పనిచేయలేదు. దీంతో సదరు ప్రాంతానికి నీటి సరఫరాను నిలిపివేశారు. గ్రావిటీపై నీటిని ట్యాంక్‌కు ఎక్కించి నీటి సరఫరాకు అధికారులు ప్రయత్నం చేయక నీటిని సరఫరాను నిలిపివేయడం గమనార్హం. ఇప్పటికైనా కనీసం స్పేర్ మోటార్లను అందుబాటులో ఉంచుకునే ప్రయత్నం చేయాలి. మోటారు పేరుతో నీటిని సరఫరాను నిలిపివేయడం అధికారుల బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తుంది. అదనపు మోటార్లు మునిసిపాల్టీలో ఉంటే ఎక్కడైనా మోటారు పనిచేయకపోతే అదనపు మోటారు ఏర్పాటు చేసిన నీటి సరఫరా చేసే అవకాశం ఉంది. ఈ దిశగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.



నరసరావుపేటలోని ఓవర్‌హెడ్ ట్యాంక్

ఉపాధి పనుల్లో అక్రమాలపై దర్యాప్తు జరిపించాలి

● కలెక్టర్, డ్వామా పీడీలకు మతుకుమల్లి మహిళల వినతి

శావల్యాపురం, జూలై 25: జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని మతుకుమల్లిలో జరిగిన పనుల్లో అక్రమాలు జరిగాయని, ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించి కూలీలకు న్యాయం చేయాలని మతుకుమల్లి గ్రామానికి చెందిన మహిళలు, కూలీలు గురువారం శావల్యాపురానికి వచ్చిన జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, డ్వామా పీడీ జోసప్‌కుమార్‌లను కలసి వినతిపత్రాన్ని సమర్పించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులకు హాజరుకాని వారితో ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మక్కై వారికి మస్టర్లు వేసి వచ్చిన వేతనాన్ని చెరిసగం పంచుకొన్నారని, ఉపాధి పనులకు హాజరైన కూలీలకు వేతనాన్ని జమ చేయకుండా మోసంచేశారని వాపోయారు. ప్రభుత్వ అనుమతి లేకుండా కూలీలతో పనులుచేయించి వేతనాన్ని జమచేయకుండా కూలీలను ఇబ్బంది పెడుతున్నాడని, సామాజిక తనిఖీ గ్రామసభలో విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళితే వారు కూడా పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది కూలీలకు 9వారాలు, మరి కొందరికి 7వారాలు వేతనాలు జమకావాల్సి ఉందన్నారు. గ్రామంలో పింఛన్లు పొందుతున్న 18మంది మహిళలను ఎంఆర్వో లేదా వీఆర్వోల ద్వారా తీసుకొన్న ధ్రువీకరణ పత్రాలు చూపించాలని, లేకపోతే పింఛన్లు తొలగిస్తామని డీఆర్పీ చెప్పాడని, గతంలో ఒంటరి మహిళలు తీసుకొన్న ధ్రువీకరణ పత్రాలు కాలక్రమేణాపోయాయని, ఇప్పుడు తాము ధ్రువీకరణ పత్రాలు ఎలా తేవాలని మహిళలు అధికారులతో తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలు బయటకు పొక్కకుండా ఫీల్డ్ అసిస్టెంట్ సామాజిక తనిఖీ అధికారులను కూడా మభ్య పెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సామాజిక తనిఖీలను మరోసారి పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. స్పందించి డ్వామా పీడీ ఉపాధి పనులపై ప్రత్యేకాధికారితో దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు.



శావల్యాపురంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మహిళలు



సామాజిక తనిఖీలో పాల్గొన్న డ్వామా పీడీ, పాల్గొన్న అధికారులు

లింగంగుంట్ల వీధుల్లోకి సాగర్ నీరు

ఇక్కట్లు పడుతున్న కాలనీ వాసులు

నరసరావుపేట రూరల్, జూలై 25: మండలంలోని లింగంగుంట్ల గ్రామంలోని ఎన్ఎస్పీ కాలువ ద్వారా వస్తున్న సాగర్ జలాలు కాలువ పొరలి వీధులవెంట ప్రవహిస్తున్నాయి.. లింగంగుంట్ల2 పంచాయతీ పరిధిలోని రైల్వే ట్రాక్ పక్కన ఉన్న 30 కుటుంబాల వారు నివసిస్తున్న నివాసాల్లోకి కాలువ నీరు చేరింది. కాలువ ప్రవాహం పెరిగేకొద్దీ పంపు బావిలో నుంచి నీరు వీధుల వెంట, ఇళ్ళలోకి వస్తున్నాయి. దీంతో రెండు మూడు రోజులుగా వీరు కంటిమీద కునుకులేకుండా గడుపుతున్నారు. ఎన్ఎస్పి కాలనీ ఆధీనంలో ఉన్న పంపు బావికి నీరు పెట్టడం వల్ల నీరు పొరలి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.. సాగర్ కాలువ ఆక్రమణలకు గురికావడం, చెత్తాచెదారం కాలువకి అడ్డుపడటం పూడికతీత పనులు చేయకపోవటం వలన కాలువ ప్రవాహం వచ్చినప్పుడల్లా ఇలా వీధుల్లో సాగర్ నీరు ప్రవహిస్తోందని కాలనీ వాసులు వాపోతున్నారు.. దీనిపై స్పందించిన లింగంగుంట్ల టీడీపీ నాయకుడు గంగుల పెద్దిరెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీ నిధులు లేకపోవడంతో తన సొంత సొమ్ముతో జేసీబీతో కాలువని సరి చేయించాడు. దీంతో కొంతమేర నీటిప్రవాహం తగ్గింది. సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించేలా తమ వంతు కృషి చేస్తానని స్థానిక ప్రజలకు గంగుల పెద్దిరెడ్డి హామీ ఇచ్చారు. నీటి ప్రవాహం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద నిలిచిపోవటంతో వాహనదారులు నడకవాసులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.



లింగంగుంట్ల నివాసాల మధ్యకు వచ్చిన సాగరునీటిని పరిశీలిస్తున్న అధికారులు, టీడీపీ నాయకులు

విద్యార్థులకు పండరీపురం రోటరీ క్లబ్ సాయం


చిలకలూరిపేట, జూలై 25: పట్టణంలోని రెండు మునిసిపల్ ఎలిమెంటరీ స్కూళ్ళకు చెందిన విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం వారు గురువారం జరిగిన కార్యక్రమాల్లో పుస్తకాలు, పలకలు తదితర వస్తువులను అందజేశారు. మారుతీనగర్‌లోని ఎస్ఎస్‌వీఎన్ ఎలిమెంటరీ స్కూల్‌లో 40మంది విద్యార్థులకు, సుగాలీ కాలనీలోని ఎలిమెంటరీ స్కూల్‌లో 70మంది విద్యార్థులకు ఈ సాయం అందజేశారు. క్లబ్ సీనియర్ సభ్యులు ఆలా దాసునాయన ఆర్థికసాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ ముఖ్య అతిథిగా పాల్గొని వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వీ శరత్ కుమార్‌శాస్త్రి, పుల్లా వెంకటసుబ్బారావు, సభ్యులు చెంచుపన్నయ్య, కొల్లా సింగారావు, బిట్రా నాగేశ్వరరావు, కే వీరరాఘవయ్య, భాస్కర్‌రెడ్డి, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపో వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న నాగశ్రీను రాయల్, తదితరులు

వినుకొండలో జనసేన పార్టీ సభ్యత్వం నమోదు

వినుకొండ, జూలై 25: జనసేన పార్టీ అధ్యక్షుడు కె.పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, వినుకొండ జనసేన పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం నాలుగవ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగశ్రీను మాట్లాడుతూ రూ.500 చెల్లించి సభ్యత్వం తీసుకున్నవారికి, పవన్ కల్యాణ్ కార్యక్రమాలకు ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రమాదంలో మృతిచెందిన క్రియాశీలక కార్యకర్తలకు రూ.5లక్షలు బీమా సౌకర్యం, ప్రమాదానికి గురైన కార్యకర్తలకు రూ.50వేలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణంలోని కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని సభ్యత్వం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఫ్లెక్సీలు కట్టే యువతకు సొంత నిధులతో సభ్యత్వ రుసుం చెల్లించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు

విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి

● జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు

శావల్యాపురం, జూలై 25: శిక్షా సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22 నుంచి 29వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించనున్న విద్యా వారోత్సవాలను హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులంతా కలసి విజయవంతం చేయాలని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. శావల్యాపురం జడ్పీ పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులు, ఉపాధ్యాయుల బోధన ప్రణాళికలు, విద్యార్థుల సామర్థ్యాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. డీఈవో మాట్లాడుతూ పల్నాడు జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ కిట్స్ పంపిణీ పూర్తయిందన్నారు. జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులకు త్వరలో పంపిణీ చేస్తామన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా బాలబాలికలతో ఆటలు ఆడించడం, వారిలో సృజనాత్మకతను వెలికితీయడం, బొమ్మలతో విద్యార్థులకు సులభమైన రీతిలో విద్యాబోధన వంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ నెల 29వ తేదీన దాతల సహకారంతో విద్యార్థులకు తిథి భోజనాన్ని ఏర్పాటుచేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మద్దిగుంట్ల సాంబశివరావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాసరాజు, సీనియర్ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, భువనేశ్వరి, విమలకుమారి, పీడీ రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

అలవాలలో వ్యాధులపై అవగాహన

రొంపిచర్ల, జూలై 25: మండలంలోని అలవాల గ్రామంలో సీజనల్ వ్యాధులపై గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వ్యాధుల గురించి వివరించారు. పెద్ద వాళ్ళకు వేసే వ్యాక్సిన్‌ను అందజేశారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ శౌరీలు, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఆషా, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

చిలకలూరిపేట, జూలై 25: పట్టణంలోని నెహ్రూ నగర్‌లో ఉన్న మునిసిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం అడపా మస్తాన్ నోట్ పుస్తకాలు, ఇతర వస్తువులను అందజేశారు. ఆయన తల్లి మస్తానమ్మకు గుర్తుగా మనుమరాలు మాధురి విద్యార్థులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ విల్సన్, రిడ్ సొసైటీ డైరెక్టర్ రవిబాబు, స్కూల్ హెడ్ మాస్టర్ అబ్రహం నాయక్, కాజావలి, రాజేష్, మోషే, ఏసు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు తోడ్పాటునందించాలి

● ఆప్కో వాణిజ్య అధికారి శివప్రసాదు

క్రోసూరు, జూలై 25: ప్రజలందరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వ రంగ సంస్థ ఆప్కో వాణిజ్య అధికారి శివప్రసాదు గురువారం కోరారు. ఆప్కో వస్త్రాలను వినియోగదారులకు చేరువ చేసేందుకు అమ్మకాలపై 30శాతం రాయితీ ఇస్తున్నట్టు ఆయన చెప్పారు. కొన్ని ఎంపిక చేసిన వస్త్రాలపై 50 శాతం కూడా రాయితీ ఇస్తున్నట్టు చెప్పారు. అంతేగాక ఆప్కో ఆన్‌లైన్ వెబ్‌సైట్‌తో పాటు అమేజాన్, ఫ్లిప్ కార్టు, మింత్ర వంటి ఆన్‌లైన్‌ల స్టోర్‌ల నుంచి కూడా ఈ వస్త్రాలు కొనుగోలు చేయవచ్చన్నారు. సత్తెనపల్లి పాత తాలూకా పరిధిలో సత్తెనపల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా ఉన్న వావిలాల మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అన్ని వసతులతో 30 నుంచి 50 శాతం డిస్కౌంట్‌తో తమ షోరూమ్‌ను ప్రారంభించినట్టు తెలియజేశారు.

ఎస్పీకి కొమ్మాలపాటి సత్కారం

నరసరావుపేట టౌన్, జూలై 25: పల్నాడు జిల్లాలో నూతనంగా నియమించబడిన ఎస్పీ కే శ్రీనివాసరావును టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పల్నాడులో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు అసాంఘిక శక్తులను ఉక్కుపాదంతో అణిచివేయాలని ఎస్పీకి సూచించారు. జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు.



ఎస్పీ కే శ్రీనివాసరావును సత్కరిస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్

దాడి ఘటనపై కేసు నమోదు

నాదెండ్ల, జూలై 25: మండలంలోని కనపర్రులో ముగ్గురు వ్యక్తులపై దాడి చేసిన సంఘటనకు సంబంధించి నాదెండ్ల పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. ఎస్ఐ బాలరామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కనపర్రు గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ళ వెంకాయమ్మ, అదే గ్రామానికి చెందిన అంకమ్మరావుల మధ్య ఆర్థిక వ్యవహారాల విషయంలో వివాదం ఉంది. డబ్బులు అడిగినా అంకమ్మరావు బాకీ చెల్లించకపోవటంతో వెంకాయమ్మ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. న్యాయస్థానం వెంకాయమ్మకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఇంటిని స్వాధీనం చేసుకుంటానని అంకమ్మరావుకు వెంకాయమ్మ చెప్పటంతో వారిద్దరి మధ్య వివాదం ఏర్పడింది. ఈ క్రమంలో అంకమ్మరావుతో పాటు అతని ముగ్గురు కుమారులు వెంకాయమ్మ, ఆమె కుమారుడిపై దాడి చేశారు. అంతేగాకుండా పూదోట కొండయ్య అనే వ్యక్తిపై దాడిచేసి గాయపరిచారు. దాడి విషయమై వెంకాయమ్మ, కొండమ్మలు వేర్వేరుగా ఫిర్యాదు చేయటంతో నాదెండ్ల పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు.



బీసీజీ టీకా వేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

బీసీజీ టీకా వేయించుకోవాలి

60 ఏళ్ళు పైబడిన వారు

● ఎంపీహెచ్‌వో గురుమూర్తి

యడ్లపాడు, జూలై 25: అరవై ఏళ్ళు పైబడిన వారంతా బీసీజీ టీకా వేయించుకోవాలని ఎంపీహెచ్‌వో గురుమూర్తి కోరారు. క్షయవ్యాధి నిర్మూలనలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో బీసీజీ టీకాలు వేసే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. యడ్లపాడు రచ్చబండ సెంటర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన టీకాల కార్యక్రమంలో 60ఏళ్ళు పైబడిన వారితోపాటు 18ఏళ్ళు నిండి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి బీసీజీ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌వో గురుమూర్తి మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి సోమ, గురువారాల్లో బీసీజీ టీకాలను వేయడం జరుగుతుందన్నారు. అందుబాటులో ఉన్న కేంద్రాలకు వెళ్ళి టీకా వేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జాలాది ప్రాథమిక పాఠశాలలో జరిగిన శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో నృత్యం చేస్తున్న చిన్నారులు

సృజనాత్మకతను వెలికి తీసేందుకు శిక్షా సప్తాహ్

● ఎంఈవో నాగరత్నం

యడ్లపాడు, జూలై 25: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు శిక్షా సప్తాహ్ కార్యక్రమం దోహదపడుతుందని మండల విద్యాశాఖాధికారి నాగరత్నం అన్నారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక దినోత్సవాన్ని గురువారం ఏర్పాటుచేశారు. దీనిలో భాగంగా విద్యార్థులకు పద్యాలు, అభినయ గేయాలు, నాటికలు, సంప్రదాయ నృత్య ప్రదర్శనలపై శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ప్రదర్శనలు చేయించారు. జాలాది ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాల్లో ప్రవేశాన్ని కల్పించడమే శిక్షా సప్తాహ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. క్రీడా సాంస్కృతిక పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం వలన స్నేహపూరిత వాతావరణం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఆలోకం లక్ష్మీతులసి, ఉపాధ్యాయులు పద్మజ, రత్నకుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రెడ్డిపాలెం మోడల్ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు

రొంపిచర్ల, జూలై 25: మండలంలోని రెడ్డిపాలెం ఏపీ మోడల్ పాఠశాలలో శిక్ష సప్తాహ కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పద్యపఠన పోటీలు, కోలాటం పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రవినాయక్ మాట్లాడుతూ ఆటపాటల వల్ల విద్యార్థుల్లో సహకార ధోరణి అలవడుతుందన్నారు. గెలుపు, ఓటములు సమానంగా తీసుకునేతత్వం, సమన్వయం చేసుకొనే పద్ధతి అలవాటు అవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ పోటీల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమం విజయవంతం కావటానికి సహకరించిన వారికి అభినందనలు తెలిపారు.

వాగు కరకట్టలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో-కన్వీనర్ బాలాజీ

చిలకలూరిపేట, జూలై 25: ఓగేరు వాగు కరకట్టలు ధ్వంసం చేసిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో-కన్వీనర్ పెంటేల బాలాజీ గురువారం డిమాండ్ చేశారు. ఇటీవల ఎన్నికల సమయంలో వైసీపీకి చెందిన కొందరు కట్టలను తవ్వి మట్టి అమ్మకాలను జరిపారని ఆరోపించారు. వాగు ఉధృతి పెరిగితే కరకట్టల ధ్వసంవల్ల సమీప ప్రాంత ప్రజలకు ముంపు సమస్య ఏర్పడుతుందన్నారు. కరకట్టలను ధ్వంసం చేసినవారితో కఠినంగా వ్యవహరించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు.

సులభతరంగా ఆధార్‌లో మార్పులు, చేర్పులు

● డీఎల్‌డీవో వెంకటరెడ్డి

నూజెండ్ల, జూలై 25: ప్రజలకు సులభతరంగా ఆధార్‌లో చేర్పులు, మార్పులు చేసుకునేలా గ్రామ సచివాలయాల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు డీఎల్‌డీవో ఎం వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని రవ్వవరం సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని డీఎల్‌డీవో ఎం వెంకటరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డుల్లో సవరణలను, బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవటంలో ప్రజలు ఎదుర్కొంటున్న వ్యయ ప్రయాసలను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో టీ వీరభద్రాచారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.